

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

గురువారం 2-07-2026 పేజీలు : 16


## తుపాకీ వదిలి..



### నాగలి పట్టిన లక్ష్మి..

**అడవి బాట నుండి జీవన పోరాట బాట వైపు**

**సొంత ఊరికి చేరిన లొంగిపోయిన మాజీ మావోయిస్టు**

చర్ల, జూలై 1 (విజన్ ఆంధ్ర): ఒకప్పుడు అడవుల్లో తుపాకీ చేతబట్టి సాయుధ పోరాటం చేసిన యువతి, నేడు అదే చేతులతో నాగలి పట్టి, మట్టిలో కలిసి కొత్త జీవితాన్ని ఆరంభించింది, హింసాత్మక మార్గాన్ని వీడి, స్వగ్రామంలో వ్యవసాయమే జీవనాధారంగా సాగుతున్న పొడియం లక్ష్మి ప్రయాణం

13 లో...

**ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందికి**

## గుడ్ న్యూస్

**ఫస్ట్ తారీఖున జీతాల జమ**

**- ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, జూలై 01 (విజన్ ఆంధ్ర) : ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాల చెల్లింపు విషయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, సొసైటీలు, విశ్వవిద్యాలయాలు, ఇతర ప్రభుత్వ అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందికి ఈ నెల మొదటి తేదీనే జీతాలు విడుదలయ్యాయి.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ బుధవారం ఉద్యోగుల జీతాలను విడుదల చేసింది.

14 లో...

## నిబంధనలు పాటించారా..?

**- ప్రభుత్వ పాఠశాలకు సమీపంలో ప్రైవేట్ విద్యాసంస్థ..!**

**- అనుమతులు, గుర్తింపుపై అధికారులే చెప్పాలి..!**

**- విద్యార్థుల సంఖ్యపై ప్రభావం పడుతుందా..?**

**-ప్రభుత్వ స్కూల్‌కు సమీపంలో ప్రైవేట్ మాంటిస్సోరి.. విద్యా వ్యవస్థలో అసమాన పోటీకి తెరలేపుతోందా..?**

**- ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామంటున్న ప్రభుత్వం.. అదే ప్రాంతంలో ప్రైవేట్ విద్యాసంస్థల విస్తరణపై ప్రశ్నలు..?**




టేకులపల్లి, జూలై 01 (విజన్ ఆంధ్ర) : టేకులపల్లి మండలంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ( ఎం పి పి ఎస్)కు అతి సమీపంలో ప్రైవేట్ మాంటిస్సోరి పాఠశాల నిర్వహణ సాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ మౌలిక వసతులను మెరుగుపరుస్తున్న తరుణంలో, అదే ప్రాంతంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విస్తరిస్తుండటంపై విద్యావేత్తలు, ప్రజాసంఘాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

8 పేజీలో...

### పోలీసు వేషంలో దందా...

## నకిలీ కానిస్టేబుల్ అరెస్ట్



**-హాస్టల్‌లోకి చొరబడి యువతులను బెదిరించిన కేటుగాడు**

**-నిందితుడి వద్ద నగదు, పోలీసు యూనిఫాం, బైక్, మొబైల్ స్వాధీనం**

**-ట్రాఫిక్ పోలీసుగా నటిస్తూ వాహనదారుల నుంచీ కూడా వసూళ్లు -నకిలీ పోలీసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన**

5 పేజీలో...

## 'విజన్ ఆంధ్ర' వార్తకు తిరుగులేని విజయం!

**జనావాసాల మధ్య నూతన సెల్ టవర్ పనులు పూర్తిగా నిలిపివేత గ్రామసభలో మెజార్టీ సభ్యుల నిర్ణయం.. కదిలిన యంత్రాంగం సమస్య ఏదైనా.. 'విజన్ ఆంధ్ర'కు విజయమే తప్ప అపజయాలు లేవని మరోమారు నిరూపణ!**

పెన్‌పహాడ్, జూలై 01( విజన్ ఆంధ్ర ):నిజాయితీతో కూడిన జర్నలిజానికి ఎల్లప్పుడూ విజయమే లభిస్తుందని, ప్రజా పక్షాన నిలిచే వార్తా కథనాలకు అపజయాలుండవని 'విజన్ ఆంధ్ర' తెలుగు దినపత్రిక మరోమారు చాటిచెప్పింది. ఎంతో మంది అసాధ్యం అనుకున్న ఒక క్లిష్టమైన ప్రజా సమస్యను సైతం తన కలం బలంతో సుసాధ్యం చేసి చూపించింది.

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

2 పేజీలో...

## చౌటకూర్‌లో జోరుగా కృత్రిమ కల్లు దందా..

## ఎస్ఐఆర్ సర్వేను విజయవంతం చేయండి

మల్లార్, జూలై 01 విజన్ ఆంధ్ర : అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ఓటరు (ఎస్ఐఆర్) సర్వేను విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య పిలుపునిచ్చారు. మండలంలోని మల్లారం గ్రామంలో ఓటరు ఎస్ఐఆర్ సర్వేపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల రాజయ్య యాదవ్ తో పాటు బిఎల్ఓలు బిస్కుల విజయ,బిఎల్ఏ నేరేడుకొమ్మ రాజేశ్వర్ రావు సమన్వయంతో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఓటరు ఈ సర్వేలో తప్పనిసరిగా పాల్గొని, ఇంటికి వచ్చే బిఎల్ఓ, బాఎల్ఏలకు అవసరమైన వివరాలు అందించి పూర్తి సహకారం అందించాలని, సర్వేను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా రాజు నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల రవి సాగర్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగన్నపేట రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ లింగన్నపేట శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**వైద్య అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.**

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ**



పరిగి, జూలై 01(విజన్ ఆంధ్ర ): ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలతో పాటు వైద్య అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. బుధవారం పరిగి మండలం చిట్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తుంకులగడ్డలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మిక పర్యటనలో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు వైద్యాధికారులు చిత్తశుద్ధితో పనిచేయలన్నారు. ఆసుపత్రిలో కావలసిన మందులు ఎప్పుడూ అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో సౌకర్యాలపై ఆసుపత్రికి వచ్చిన రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టిక, ఇన్ పేషెంట్ వార్డు, స్త్రీల వార్డు గదులను పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సందర్శించిన క్రమంలో మెనూ ప్రకారం భోజనాన్ని సిద్ధం చేయలేదని గుర్తించిన కలెక్టర్ తప్పనిసరిగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు అందించినట్లయితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. తుంకులగడ్డ తెలంగాణ గురుకుల పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న వంటకాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో ఏవైనా మరమ్మత్తు పనులు ఉంటే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఆర్డీవో వాసు చంద్ర, డిఎంహెచ్ఓ పి. రాంబాబు, డిఎస్విడబ్యూఓ జయపాల్ రెడ్డి, తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ హరి ప్రియా రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 'పెద్దమ్మ తల్లికి బోనాలు'



మందమర్రి, జూలై 1 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దె రాగడి ఏడో వార్డులో ముదిరాజు కుల సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి బుధవారం బోనాలు సమర్పించారు. కాగా మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని సమీపంలోని పెద్దమ్మ తల్లి ఆలయానికి డప్పు చప్పులతో ఊరేగింపుగా బయలుదేరి బోనాలు,నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఏడో వార్డు ప్రజలకు కౌన్సిలర్ గుర్రం శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# చౌటకూర్‌లో జోరుగా కృత్రిమ కల్లు దందా..

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటం?

చౌటకూర్, జులై 01 విజన్ ఆంధ్ర :- ఉమ్మడి పుల్కల్ మండలంలోని పలు గ్రామాల్లో కృత్రిమ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సహజ కల్లు అందుబాటులో లేకపోవడాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు వ్యాపారులు నిషేధిత మత్తు పదార్థాలు కలిపి కృత్రిమ కల్లును తయారు చేసి విక్రయిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
అందోల్, జోగిపేట ప్రాంతాల నుంచి సుల్తాన్‌పూర్, శివంపేట, ముదిమాణిక్యం, పెద్దారెడ్డి పేట, పోచారం, మిన్పూర్ తదితర గ్రామాలకు కృత్రిమ కల్లు సరఫరా అవుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అల్ప్రాజోలామ్, డయాజిపామ్, క్లోరల్ హైడ్రేట్ వంటి మత్తు రసాయనాలు కలుపుతున్నారని స్థానికులు చెబుతున్నారు. వీటిని సేవించిన కొందరు కీళ్ల నొప్పులు, కాళ్ల నొప్పులు, నీరసం వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు సమాచారం.ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ అక్రమ వ్యాపారంపై ఎక్సైజ్ శాఖ అధికారులు తగిన స్థాయిలో తనిఖీలు నిర్వహించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ప్రత్యేక బృందాలు కల్లు నమూనాలను సేకరించి ప్రయోగశాల పరీక్షలకు పంపేవని, ప్రస్తుతం అలాంటి చర్యలు కనిపించడం లేదని అంటున్నారు.అయితే ఈ ఆరోపణలపై స్పందించిన పుల్కల్ ఎక్సైజ్ ఎస్ఐ విజయ్‌కుమార్, కృత్రిమ కల్లు తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేక తనిఖీలు, ఆకస్మిక దాడులు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అనుమానాస్పదంగా కృత్రిమ కల్లు తయారీ లేదా విక్రయాలపై సమాచారం అందిస్తే, సమాచారదాత వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కృత్రిమ కల్లు దందాపై నిరంతర నిఘా, కఠిన చర్యలు చేపట్టాలని ఉమ్మడి పుల్కల్ మండల ప్రజలు ప్రభుత్వాన్ని, ఎక్సైజ్ శాఖను కోరుతున్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లోన్లను అర్హులకు ఇవ్వాలి

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యంగల నరేష్ మాదిగ**

ఏన్కూరు, జూలై 1(విజన్ ఆంధ్ర): ఎస్సీ కార్పొరేషన్ లోన్లలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి, మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యంగల నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్ లోన్లను రిజర్వేషన్ దామాషా ప్రకారం ఎస్సీలోని అన్ని కులాలకు వర్తింపజేయాలని కోరారు. ఎస్సీలలో ఏ ఒక్క సామాజిక వర్గానికి లబ్ధి చేకూరేలా కాకుండా.. ప్రతి యూనిట్ నందు రిజర్వేషన్ ధమాషా ప్రకారం ఎస్సీలోని అన్ని కులాలకు సామాజిక న్యాయం జరిగేలా, అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోన్ల ప్రక్రియను పునః సమీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



# శ్రీరామ్ నగర్‌లో సర్ ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కూన శ్రీనివాస్ గౌడ్

**-అధికారులు, బీఎల్వోలతో కలిసి కార్యక్రమాన్ని పరిశీలించిన డీసీసీ ఉపాధ్యక్షులు**



కుత్బుల్లాపూర్, జూలై 1 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్ సర్కిల్ పరిధి రోడా మేస్త్రి నగర్ డివిజన్‌లోని శ్రీరామ్ నగర్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సర్ ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని మేడ్చల్ డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ బుధవారం సంబంధిత అధికారులు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ఓటర్లతో మాట్లాడిన కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమం ప్రతి ఓటరికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఓటర్లందరూ తమ వ్యక్తిగత వివరాలను ఎన్యూమరేషన్ దరఖాస్తు ఫారంలో సక్రమంగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి అర్హ ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా నమోదయ్యేలా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుచ్చిరెడ్డి, గుమస్తా మధుసూదన్, వెంకటేష్, బాలకృష్ణ, బలరాం, రఘురెడ్డి, ఆసిఫ్, నరేష్, దత్తు, రజాక్, రాజిరెడ్డి, పాషా, రామకృష్ణ, రామ నరసయ్య, సంతోష్ తదితర స్థానిక నాయకులు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐ. డీ. ఓ. సీలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌లు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, జూలై 01 :( విజన్ ఆంధ్రా) భూగర్భ జలాలను పెంపొందించేలా సమీకృత కార్యాలయాల సముదాయంలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లను నిర్మించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో గల జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటర్ భవనంలోని రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. దీని నిర్మాణం వల్ల ఏమేరకు భూగర్భ జలాలు వృద్ధి చెందాయి, నిర్మాణానికి అయిన వ్యయం ఎంత తదితర వివరాలను ఆరా తీశారు. ఇదే తరహాలో ఐ.డీ.ఓ.సీలోనూ అనుకూలమైన చోట రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తరహా వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల వల్ల వర్షపు జలాలు వృధా కాకుండా భూగర్భ జలాలు ఎంతో వృద్ధి చెందుతాయని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సాయాగౌడ్ తదితరులు ఉన్నారు.

## శ్రమజీవుల పక్షాన నిలిచిన తత్వవేత్త, ధీరోదాత్తుడు కారల్ మార్క్స్- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా బ్యూరో జులై 01 (విజన్ ఆంధ్ర ):ప్రపంచ మానవాళి విముక్తి కోసం అహర్నిశలు పరితపించిన మేధావి కారల్ మార్క్స్. మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి అన్నారు. లండన్ సిటీలోని హైగేట్ పార్క్‌లో కారల్ మార్క్స్ స్మృతి వనంలో వారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి కుటుంబసభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. లక్ష్యసాధన కోసం బూర్జువా ప్రభుత్వాలను ఎదురించి అనునిత్యం శ్రమజీవుల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం కృషి చేసిన అభ్యుదయవాది కారల్ మార్క్స్ అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు. కారల్ మార్క్స్ భావజాలం ప్రపంచ దేశాలు అనుసరించి కారల్ మార్క్స్ ప్రపంచ నాయకుణ్ణిగా,ప్రపంచ తత్వవేత్తగా నిలబెట్టాయన్నారు.

# మోడల్ పాఠశాల బాలికల హాస్టల్ ప్రారంభం

**- పెద ప్రజల పిల్లల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**
**- పీసీసి సభ్యులు మున్నూరు కిషన్**
**- ప్రభుత్వం నాణ్యమైన భోజనం,విద్య అందిస్తుంది**
**- రేగోడ్ మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటు మియా**

మెదక్ /రేగోడ్ జులై 01(విజన్ ఆంధ్ర ): మోడల్ పాఠశాల బాలికల హాస్టల్ ను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశానుసారం బుధవారం నాడు రేగోడ్ మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటు మియా, పీసీసీ సభ్యులు మున్నూరి కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు,మండల విద్యాధికారి గురునాథ్ చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి హాస్టల్ భవనం ప్రారంభించారు.అనంతరం సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో ఆందోల్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత మంత్రి దేనని ఈ రోజు నాణ్యతమైన విద్యతో రేగోడు మండలం విద్య బోధన తో వంద శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులు ముందుకు దూసుకెళ్తున్నారని మరిన్ని శిఖరాలను అధిరోహించాలని వారన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మోడల్ ప్రిన్సిపాల్ ప్రవీణ, కొండాపూర్ సర్పంచ్.బి పండరీ, ఉప సర్పంచ్ ధన లక్ష్మీ మల్లికార్జున్,వట్పల్లి ఏయంసి డైరెక్టర్ ఫాజిల్, కొండాపూర్ ఉపజూ సర్పంచ్ వినాయక్ రావు,కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి,వెన్నిల రాజు తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల సాకారం కావడం ఆనందదాయకం

**- శేరిపల్లి బందారంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

దౌల్తాబాద్, జూలై 1(విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులు గౌరవప్రదమైన జీవితాన్ని ప్రారంభిస్తున్నారని దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని శేరిపల్లి బందారం గ్రామానికి చెందిన జోడు పావని--స్వామి దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి జరుగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా పెద్దపీట వేస్తోందని చెప్పారు. ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెరుకు



శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి, గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, స్థానిక సర్పంచ్ పెరుమాండ్ల నర్సింలు,సర్పంచులు బండారు లాలూ,బొక్కల నాగరాజు,దాసు,సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాసరావు,టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పడాల మల్లేశం,సంపత్ రెడ్డి,లలిత కృష్ణ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలశేఖర్ రెడ్డి,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రాజేష్,పంజా రమేష్,పిట్ల కనకరాజు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో డిమాండ్ల కోసం పోరాటం

**-జేపసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముట్టడి విజయవంతం.**

**-వేలాది కార్మికులతో మార్మోగిన డిమాండ్ల డే.**

కొత్తగూడెం,సింగరేణి జూలై 1 (విజన్ ఆంధ్ర) : కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట జేఏసీ(ఎఐటియుసి, ఐఎన్టీయుసి, సిఐటియు, హెచ్ఎంఎస్) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మహా ధర్నా, ముట్టడి కార్యక్రమం చారిత్రాత్మక విజయాన్ని సాధించింది.స ింగరేణి అన్ని ఏరియాల నుంచి వేలాది మంది కార్మికులు,నాయకులు భారీగా తరలివచ్చి ఉద్యమానికి సంఘీభావం తెలుపుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు."డిమాండ్ల డే"గా నిర్వహించిన ఈ పోరాట కార్యక్రమం సింగరేణి కార్మిక ఐక్యతకు,ఉద్యమ స్ఫూర్తికి మరోసారి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎఐటియుసి అధ్యక్షులు,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ,కార్మికుల సహనాన్ని బలహీనతగా భావిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.దేశ సంపదను సృష్టిస్తున్న కార్మికులకు న్యాయంగా రావాల్సిన హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు.వెంటనే 12వ వేజ్ బోర్డును ఏర్పాటు చేసి వేతన సవరణ పూర్తి చేయాలని,కార్మిక హక్కులను హరించే నాలుగు



లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు మరింత ఉధృతమవుతాయని స్పష్టం చేశారు.అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ,సింగరేణి కార్మికుల శ్రమతో కోట్లాది రూపాయల లాభాలు ఆర్జిస్తున్న పాలకులు,అదే కార్మికులకు రావాల్సిన హక్కులను నిరాకరించడం దారుణమని మండిపడ్డారు.12వ వేజ్ బోర్డు ఏర్పాటు విషయంలో కొనసాగుతున్న జాప్యాన్ని వెంటనే నివారించాలని,నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో శ్రమ చట్టాలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను కార్మిక ఉద్యమం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు.అవసరమైతే సమ్మెలు, ముట్టడులు, నిరవధిక ఆందోళనలతో ప్రభుత్వాన్ని,యాజమాన్యాన్ని దిగివచ్చేలా చేస్తామని హెచ్చరించారు.కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఉద్యమం ఆగదని నాయకులు స్పష్టం చేశారు.సింగరేణి చరిత్రలో కార్మికులకు లభించిన ప్రతి హక్కు ఉద్యమాల ద్వారానే సాధించబడిందని గుర్తు చేస్తూ,ఈసారి కూడా కార్మికుల ఐక్యతతో మరో చారిత్రాత్మక విజయాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.కార్మికుల ఐక్యశక్తి ముందు కార్మిక వ్యతిరేక విధానాలు నిలవవని,అవసరమైతే మరింత ఉధృత కార్యాచరణ చేపడతామని ప్రకటించారు.ఈ మహా ధర్నా,ముట్టడి కార్యక్రమంతో సింగరేణి కార్మిక లోకం మరోసారి తన పోరాట పటిమను చాటిచెప్పింది.12వ వేజ్ బోర్డు వెంటనే ఏర్పాటు చేసి,నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి అనే నినాదాలతో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ పరిసరాలు మార్మోగాయి.డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమ జ్వాల ఆరదని,పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్,డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కె.సారయ్య, వీరభద్రయ్య,వై.వి.రావు,ముస్కె సమ్మయ్య,వంగ వెంకట్,బ్రాంచ్ కార్యదర్శులు మల్లికార్జున్,రమణమూర్తి,నజీర్ మేకల ఈశ్వర్,సుధాకర్,గట్టయ్య, ఐఎన్‌టీయూసీ నాయకులు జనక్ ప్రసాద్,త్యాగరాజన్,లక్ష్మారెడ్డి, ఆల్బర్ట్,పీతంబరం,రజాక్,సీఐటీయూ నాయకులు మంద నర్సింహారావు,రాజిరెడ్డి,విజయగిరి శ్రీనివాస్,హెచ్ఎంఎస్ నాయకులు కృష్ణ ప్రసాద్,ఆంజనేయులు,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.భారీ సంఖ్యలో కార్మికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే



నిజామాబాద్ జులై01:( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ నగరంలోని బుధవారం సందీప్ గార్డెన్స్ లో డాక్టర్స్ డే,చార్టర్డ్ అకౌంటెంట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాదుకు చెందిన ఆరుగురు వైద్యులతో పాటు ముగ్గురు చార్టర్డ్ అకౌంటెంట్లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి
ముఖ్యాతిధిగా లయన్స్ రీజియన్ చైర్మెన్ పుల్లం హన్మాండ్లు హాజరై మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. ఆరోగ్యకర సమాజం కోసం వైద్యులు చేస్తున్న నిర్విరామ కృషి అభినందనీయమన్నారు.. లయన్స్ లాంటి స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే వైద్య శిబిరాలలో వైద్యులు పాల్గొంటూ ఉచిత వైద్య సేవలు అందజేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా అదనపు కోశాధికారి పి. లక్ష్మీనారాయణ,జిల్లా కార్యదర్శి డి. యాదగిరి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్,లయన్స్ రీజియన్ కార్యదర్శి జి. నాగేశ్వరరావు,జోన్ చైర్మెన్ అబ్బాయి లింబాద్రి,
లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు ,పి. రాఘవేందర్,చింతల గంగాదాస్,
ప్రోగ్రాం చైర్మెన్ పి.శ్రీనివాస్,కోశాధికారి అంకం రాజేందర్ పాల్గొన్నారు.



# రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

మెదక్ /రేగోడ్ జూలై 01(విజన్ ఆంధ్ర ):రేగోడ్ మండలం లయన్స్ క్లబ్ 2026 - 2027 సంబంధించిన రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నారాయణాయ ఖేడ్ లయన్స్ క్లబ్ ఎక్స్‌టెన్షన్ చైర్మన్ దిగంబర్ రావు ,రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ తొలి మాజీ అధ్యక్షులు మున్నూరి కిషన్ ఆధ్వర్యంలో రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా ఎల్.పీర్య నాయక్, ప్రధాన కార్యదర్శి శారాయినోళ్ళ సంతోష్ రావు, కోశాధికారి జంగం శివరాజయ్య స్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జగరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సాదా బైనామా దరఖాస్తుల పై నిర్లక్ష్యం వద్దు

## - ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా (విజన్ ఆంధ్ర) బుధవారం 1:మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్ , నర్సాపూర్ తూప్రాన్ ఆర్డీవోలు అన్ని మండలాల తహసీల్దార్లతో భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, రెవిన్యూ పాలనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. డివిజన్లు, మండలాల వారీగా భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని . పట్టాదారు పాస్ పుస్తకాలు, నమోదైన వివరాలు, వారసత్వ హక్కుల నమోదు, సర్వే నంబర్ల వారిగా భూ వివరాల ధృవీకరణ తదితర నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.
భూ భారతి కార్యక్రమం అమలు పురోగతి, భూ రికార్డుల పరిశీలన, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వ అవసరాలకు, అభివృద్ధి పనులకు సంబంధించిన భూ సేకరణలో నిబంధనలు పాటిస్తూ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.
సాదా బైనామా దరఖాస్తులను జాప్యం చేయకుండా క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పత్రాలు, ఆధారాలు, గ్రామ పత్రాలు ఆధారంగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు
ఈ కార్యక్రమంలో సంబంధిత తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు

# అందరికి ధన్యవాదాలు - దేవల్ల శశికళ

అనంతపురం టౌన్ జూన్ 30 ( విజన్ ఆంధ్ర ): విధినిర్వహణలో అన్నివిధాలుగా సహకరించి తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలని ఐసీడీస్ పీడీ దేవల్ల శశికళ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ తనను ఇంతగా అభిమానించి ఉద్యోగ జీవితంలో సహకరించిన సీడీపీఓలు,సిబ్బంది కి ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఒకానొక సమయంలో శశికళ ఉద్యోగ విరమణ చేస్తున్న సమయంలో కొందరు బోవోద్వేగానికి లోనవ్వుతు కనిపించారు.

# రైతు 'ఆశీర్వాద సభ ' కాదు... కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు 'శాపనార్ధాలసభ

**- రూ. 28 వేల కోట్ల రైతుబంధు బకాయిలు ఎగవెట్టి రూ. 2500 కోట్ల ఇస్తూ ఆర్భాటాలా?**

**- ఆనాడు కేవలం ప్రెస్ మీట్‌తో రూ. 73 వేల కోట్లు రైతుబంధు వేసిన కేసీఆర్..**

**- రుణమాఫీ కాదు.. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న నమ్మకం మాఫీ అయ్యింది**

**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



నిజామాబాద్ జూలై01:( విజన్ ఆంధ్ర ) రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయ్యారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు.
నిన్న శిల్పకళా వేదికలో నిర్వహించింది 'రైతు ఆశీర్వాద సభ' కాదు.. అది అన్నదాతల 'శాపనార్థాల సభ'. అని అన్నారు.
రుణమాఫీ చేయనందుకా?, రైతుబంధు ఎగ్గొట్టినందుకా?, వడ్లు కొననందుకా?, యూరియా ఇవ్వనందుకా? కరెంట్ కట్ చేస్తున్నందుకా? దేనికి రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆశీర్వదించాలి ?" అని ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు.
ఈ సభల ఖర్చు చూస్తుంటే "చారాణా కోడికి బారాణా మసాలా" చందంగా ఉందని ఎద్దేవా చేశారు.
గతంలో కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి ఆర్భాటాలు, వృధా ఖర్చులు లేకుండా కేవలం ఒక ప్రెస్ మీట్ ద్వారా ప్రకటించి, 11 సీజన్లలో రూ. 73 వేల కోట్ల రైతుబంధు నిధులను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారని గుర్తు చేశారు. ఒక్క రూపాయి కూడా ప్రజాధనాన్ని వృధా చేయలేదన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సీజన్లలో మూడు సీజన్ల రైతుబంధు ఎగ్గొట్టి, దాదాపు రూ. 28 వేల కోట్లు రైతులకు బాకీ పడిందని అన్నారు. ఈ రూ. 28 వేల కోట్ల పాత బాకీలో నుంచి కేవలం రూ. 2500 కోట్లు విదిల్చి, దానికోసం వందల కోట్లతో సభలు పెట్టి అట్టహాసం చేయడం హాస్యాస్పదమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తదుపరి ఇవ్వబోతామంటున్న రూ. 9 వేల కోట్లు కూడా రైతుల పాత బాకీల కిందికే వస్తాయని, కొత్తగా ఇస్తున్నదేమీ లేదని స్పష్టం చేశారు. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లు ఎకరాకు రూ. 15 వేల చొప్పున ఇస్తే రైతులకు రూ. 55 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంటుందని, కానీ ఇచ్చింది కేవలం రూ. 27 వేల కోట్లేనని, ఇంకా రూ. 28 వేల కోట్లకు పైగా రైతుబంధు నిధులను ప్రభుత్వం ఎగ్గొట్టిందని మండిపడ్డారు.
ఎన్నికల సమయంలో రూ. 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో అందరికీ చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, గద్దెనెక్కిన తర్వాత రైతుల నోట్లో మట్టి కొట్టిందని, రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 వేల కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉండగా కేవలం రూ. 21 వేల కోట్లు మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. బాల్కొండ నియోజకవర్గంలో 52 వేల మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉండగా, కేవలం 22 వేల మందికే జరిగిందని, మిగిలిన 30 వేల మంది రైతులు ఇప్పటికీ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. నిన్నటి రైతు సభలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేవలం 'స్వల్పకాలిక రుణాలు' మాత్రమే మాఫీ చేస్తామని చెప్పడం రైతాంగాన్ని నట్టేట ముంచడమేనని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా యూరియా దొరకక అన్నదాతలు అల్లాడుతుంటే, ప్రభుత్వం అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు.
'నేను మాట ఇస్తే తప్పను" అని రేవంత్ రెడ్డి పలికే ప్రగల్భాలు, ఉత్తర కుమారుడి ప్రగల్భాలులా ఉన్నాయని, ఇది ప్రపంచంలోనే 8వ వింత అని ఎద్దేవా చేశారు.
100 రోజుల్లో 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని చెప్పి..900 రోజులైనా ఇప్పటికి మహిళలకు రూ. 2500, 2000 నుండి 4000 పెన్షన్ పెంపు , తులం బంగారం,విద్యార్థిని లకు స్కూటీలు, రూ. 5 లక్షల భరోసా కార్డు, రూ. 15,000 రైతు భరోసా, వడ్లకు రూ. 500 బోనస్
2 లక్షల ఉద్యోగాలు,4000 నిరుద్యోగభృతి వంటి ఏ ఒక్క హామీనైనా సంపూర్ణంగా అమలు చేయకపోవడం మాట తప్పడం కాదా అని నిలదీశారు. "కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా" అని చెప్పి, మూడు నెలలకే మల్కాజ్‌గిరిలో ఎంపీగా పోటీ చేసి మాట తప్పిన చరిత్ర రేవంత్ రెడ్డిదని గుర్తు చేశారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ చేస్తున్న అప్పుల ప్రచారాన్ని వేముల ప్రశాంత్ రెడ్డి పూర్తిగా అబద్ధమన్నారు. కేసీఆర్ గారి 10 ఏళ్ల పాలనలో తెలంగాణ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం రూ. 3 లక్షల 80 వేల కోట్లు మాత్రమేనని అన్నారు. పార్లమెంట్ లో కాంగ్రెస్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్రం స్పష్టమైన సమాధానం ఇచ్చింది అన్నారు. కేసీఆర్ గారు తెచ్చిన అప్పులతో మిషన్ భగీరథ, 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు, చెక్ డ్యామ్‌లు, సెక్రటేరియట్, అమరవీరుల స్మారక చిహ్నం, 30 కలెక్టరేట్లు మరియు 119 ఎమ్మెల్యే కార్యాలయాల వంటి శాశ్వత ప్రగతి సంపదను సృష్టించారని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్లలోనే ఏకంగా రూ. 4 లక్షల కోట్ల అప్పులు తెచ్చిందని, ఈ నిధులతో ఎం కట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సంస్కారహీనమైన భాషను, కేసీఆర్ గారిపై చేస్తున్న వ్యక్తిగత దూషణలను మానుకోవాలని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజాధనంతో ప్రకటనలు, ఆర్భాటపు మీటింగులు పెట్టడం ఆపి, ఎన్నికల హామీలైన వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే అన్నారు.
ఇకనైనా ఇలాంటి చిల్లర మాటలు బంద్ చేసి, పాలన మీద దృష్టి పెట్టి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని.. లేనిపక్షంలో ప్రజల తరఫున మీ భాషలోనే మీకు బుద్ధి చెప్పాల్సి వస్తుందని వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ మీడియా సమావేశం లో రేగుంట దేవేందర్,జెడి నాగధర్ రెడ్డి కల్లెడ ఏలియా ఆర్మూర్ మహేష్, బద్దం చిన్నారెడ్డి, రేగుల్ల రాములు బద్దం అశోక్, కుంట ప్రతాపరెడ్డి, పాపాయి యు పవన్, బోగా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## నాగారం ఆడబిడ్డలకు అండగా ప్రజల మనిషి అనిల్



లింగాల గణపురం మే 1 విజన్ ఆంధ్ర : జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నాగారం గ్రామ సర్పంచ్ గోరిగే ఉప్పలమ్మ -- భిక్షపతి కుమారుడు, నాగారం బి.ఆర్.ఎస్. పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అనిల్ గ్రామంలోని ప్రతి ఆడబిడ్డకు అనిల్ పెళ్లి కానుక పేరుతో అందిస్తున్న సేవా కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది. ఈ సందర్భంగా గోనేల లక్ష్మి, సునీత– ఉప్పలయ్య కుమార్తె భార్గవి వివాహానికి రూ.5,016/–లను పెళ్లి కానుకగా అందజేసి తన పెద్ద మనసును మరోసారి చాటిచెప్పారు. ప్రజా సేవే లక్ష్యంగా, గ్రామ అభివృద్ధే ధ్యేయంగా, ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ ముందుకు సాగుతున్న లిఅనిల్ సేవా కార్యక్రమాలు గ్రామ ప్రజల ఆదరణను పొందుతున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గోరిగే మధర్, మేకల మురళి, బి.ఆర్.ఎస్. మండల నాయకులు కౌడ ఆంజనేయులు, ఉల్లెంగుల సాయి కుమార్, బెజడి బాలరాజు, దాసరి కరుణాకర్, పార్టీ కార్యకర్తలు సానికే సాగర్, హరీష్, మేకల అశోక్, బర్ల ప్రవీణ్, ౧=ా౦ కన్వీనర్ వేముల నర్సింగం, దీ=ా పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కందుల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్



పరిగి, జూలై 01(విజన్ ఆంధ్ర ) : అధిక ధరలకు ఎరువులను విక్రయించినట్లయితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ పరిగి మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్ర ము, ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి తనిఖీ చేశారు. రైతులకు నష్టం జరగకుండా ఎమ్మార్పీ ధరలకు మాత్రమే ఎరువులు, విత్తనాలు విక్రయించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎస్ఆర్ఐ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్యుమరేషన్ ఫారంలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్త పడాలని కలెక్టర్ బిఎల్ఓ కు సూచించారు. ఓటరు జాబితాలో ఏవైనా మార్పులు ఉంటే సరి చేసుకునే విధంగా ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. బిఎల్ఓ లు తప్పనిసరిగా గుర్తింపు కార్డు, టోపీ కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ హరి ప్రియా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజం

కుల్కచర్ల, జులై, 01(విజన్ ఆంధ్ర): ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు. కుల్కచర్లలో పీఏసీఎస్ సీఈవో బక్కారెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ... ఉద్యోగ విరమణ పొందుతున్న బక్కారెడ్డి కుల్కచర్ల ప్రాథమిక సహకార సంఘు బ్యాంకు ఉద్యోగిగా మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందన్నారు. ప్రాథమిక సహకార సంఘాలను బలోపేతం చేసిన ఘనత అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కు దక్కుతుందన్నారు. నేడు మండలాల్లో ఏర్పాటైన సంఘాలు రైతులకు అందుబాటులో ఉండి మంచి సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు. బక్కారెడ్డి తన సేవలను ఇక ముందు కూడా సమాజానికి ఉపయోగపడే విధంగా సేవలు అందించాలని



సూచించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మొగులయ్య, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, స్థానిక నాయకులు, పీఏసీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ఉచిత స్కూల్ కిట్ల పంపిణీ

**-రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**

**-విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేత**

**-స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సమన్వయంతో నిర్వహణ**

**-విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపు**

కుత్బుల్లాపూర్, జూలై 1 (విజన్ ఆంధ్ర): 281వ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో ఉన్న కాబ్సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ కిట్లు పంపిణీ చేశారు. స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జల్దా లక్ష్మీనాథ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కిట్లను అందుకున్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ అధ్యక్షుడు చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం ద్వారా వారి చదువుకు చేయూత అందించడం తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు



అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి వెంకట్ రెడ్డి, సభ్యులు అభిషేక్, ధనుంజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరి, ఉపాధ్యాయులు వేణుగోపాల్, విజయశాంతి, శ్రావిక, సుమ, బాబీ, శంకర్‌తో పాటు యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధ్యతలు స్వీకరించిన నార్త్ ఎమ్మార్వో

నిజామాబాద్ జులై01:( విజన్ ఆంధ్ర ): నిజామాబాద్ ఉత్తర మండల తహసీల్దారుగా హరి కిషోర్ శర్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటివరకు హైదరాబాద్ లోని సీసీఎల్ఏ లో విధులు నిర్వర్తించారు. గత కొన్ని మాసాలుగా ఇంచార్జ్ ల పాలనాలో కొనసాగిన ఉత్తర మండల తహసీల్దార్ కార్యాలయానికి ఎట్టకేలకు పూర్తిస్థాయి అధికారిని నియమించారు. గతంలో ఇన్చార్జిగా కొనసాగిన అప్పటి తహసీల్దార్ల పాలనలో అనేక అవినీతి అక్రమాలు చోటు చేసుకున్న విషయం తెలిసిశీదే. దీంతో ఇటీవలే నార్త్ కార్యాలయం రికార్డ్ అసిస్టెంట్ రాహుల్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఈ అక్రమాలలో మరికొందరి పాత్ర ఉండటంతో సమగ్ర విచారణకు ఆదేశించారు. ఈ పరిస్థితులలో పూర్తిస్థాయి తహసీల్దార్ గా హరి కిషోర్ శర్మ బాధ్యతలు స్వీకరించడం కత్తి మీద సాము లాంటిదే.



# పోలీసు వేషంలో దందా... నకిలీ కానిస్టేబుల్ అరెస్ట్

కుత్బుల్లాపూర్, జూలై 1 (విజన్ ఆంధ్ర): పోలీసు కానిస్టేబుల్‌గా నటిస్తూ యువతులను, ప్రజలను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ పోలీసును పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి నగదు, పోలీసు యూనిఫాం, మొబైల్ ఫోన్, పల్సర్ మోటార్ సైకిల్, టాయ్ గన్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సిద్ధిపేట జిల్లా ములుగు మండలం బండ మైలారం గ్రామానికి చెందిన పండి యాదగిరి అలియాస్ అనిల్ కుమార్ (25) ప్రస్తుతం సెక్యూరిటీ సూపర్వైజర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో మహంకాళి ట్రాఫిక్ పోలీసుల వద్ద క్యాజువల్ లేబరర్‌గా పని చేసిన అనుభవంతో పోలీసుల వ్యవహారశైలిని గమనించిన అతడు, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పోలీసు యూనిఫాం, జెర్కిన్ సమకూర్చుకుని పోలీసుగా చలామణి అవుతున్నాడు. దుండిగల్ ప్రాంతంలోని ఓ బాలికల హాస్టల్‌లో గతంలోనూ ఇదే తరహాలో బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు విచారణలో తేలింది. అలాగే పేట్ బషీరాబాద్--మేడ్చల్ రహదారిపై ట్రాఫిక్ పోలీసుగా నటిస్తూ వాహనదారులను ట్రాఫిక్ కేసుల పేరుతో బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. సుమారు పదిహేను రోజుల క్రితం సూచిత్రలోని మోనిడా శ్రీ గర్ల్స్ హాస్టల్ నిర్వహకులను రాత్రి 10:30 గంటల తర్వాత హాస్టల్ నిర్వహించవద్దని హెచ్చరించిన నిందితుడు, జూన్ 29 రాత్రి మళ్లీ హాస్టల్‌కు వెళ్లి యువతులను వ్యభిచార కేసుల్లో ఇరికిస్తానంటూ బెదిరించాడు. వారి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని ఫొటోలు తీసి, కేసులు నమోదు చేయకుండా ఉండాలంటే రూ.5 వేలివ్వాలని డిమాండ్ చేసి చివరకు రూ.2 వేల నగదు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. హాస్టల్ నిర్వాహకుడు గూడూరు విజయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పేట్ బషీరాబాద్ పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.2 వేల నగదు, పోలీసు యూనిఫాం, ఖాకీ దుస్తులు, బెల్ట్, నేమ్‌ప్లేట్, జెర్కిన్, రెడ్‌మీ మొబైల్ ఫోన్, పల్సర్ మోటార్ సైకిల్, పౌచ్, టాయ్ గన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో పేట్ బషీరాబాద్ పోలీసులు ఛేదించారు. ఈ నేపథ్యంలో ప్రజలకు పోలీసులు కొన్ని సూచనలు చేశారు. పోలీసులమంటూ వచ్చే వ్యక్తుల గుర్తింపు కార్డును తప్పనిసరిగా పరిశీలించాలని, అనుమానం కలిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్--100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మెనూ పాటించని ప్రధానోపాధ్యాయుడు మెమో జారీ చేసిన కలెక్టర్



పరిగి, జూలై 01(విజన్ ఆంధ్ర ): వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో కలెక్టర్ జరిపిన ఆకస్మిక తనిఖీలో భాగంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్యాల ప్రధానోపాధ్యాయుడు పీఎం పోషణ్ (మధ్యాహ్న భోజన) పథకం కింద నిర్దేశించిన మెనూను పాటించడం లేదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ గమనించారు. విద్యార్థులకు వడ్డించిన భోజనం ప్రభుత్వం ఆమోదించిన మెనూకు భిన్నంగా ఉన్నట్లు కనుగొన్నారు. పీఎం పోషణ్ పథకం కింద ఆశించిన పోషకాహార ప్రమాణాలను నిర్ధారించడానికి, ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి నిర్దేశిత మెనూను ఖచ్చితంగా పాటించడం ఎంతైనా అవసరం ఉందన్నారు. ప్రధానోపాధ్యాయుడు చేసిన నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించి కలెక్టర్ మెమో జారీ చేశారు. నిర్దేశిత మెనూ నుండి వైదొలగడానికి గల కారణాలపై సమగ్ర వివరణను సమర్పిస్తూ మెమో అందిన ఒక్కరోజు లోగా కలెక్టర్ కార్యాలయానికి నివేదిక సమర్పించాలని ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి లోపాలు పునరావృతమైతే తీవ్రంగా పరిగణించబడుతుందని, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



## జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా పేదలకు

# ఉచిత వైద్య శిబిరం

**-వైద్య సేవలకు గుర్తింపుగా లోతువాగు సర్పంచ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

లక్ష్మీదేవిపల్లి,జూలై 1(విజన్ ఆంధ్ర) : జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా లోతువాగు గ్రామపంచాయతీ పరిధిలోని గిరిప్రసాద్ నగర్,జయశంకర్ కాలనీలలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆశిష్ జకోటియా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 100 మందికి పైగా పేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.వైద్య శిబిరం అనంతరం గ్రామ ప్రజలకు నిస్వార్థంగా ఉచిత వైద్య సేవలు అందించినందుకు గుర్తింపుగా,జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా లోతువాగు సర్పంచ్ ఈసం కళ్యాణి ఆధ్వర్యంలో డాక్టర్ ఆశిష్ జకోటియాను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు డాక్టర్ అందించిన సేవలను కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు.జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం,అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంది.గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లోతువాగు ఉపసర్పంచ్ యాకూబ్ పాషా,కార్యదర్శులు పసుపులేటి కృష్ణ, తుమ్మల వెంకట్,వార్డు సభ్యులు మల్లాది పుల్లయ్య,పదం ఉమ్,సీపీఐ నాయకులు గుత్తుల సత్యనారాయణ,కడారి పోశం,ఎడ్ల శీను,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెవాసులకు పట్టాలు.. నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**- ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



చేవెళ్ల, జులై 01 (విజన్ ఆంధ్ర): గుడిసెలు వేసుకుని భూ పోరాటం చేస్తున్న కుటుంబాలకు వెంటనే పట్టాలు మంజూరు చేసి, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు స్థలాలు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, కార్యాలయం ఎదుట మహాధర్నా చేపట్టారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు, చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కే. రామస్వామి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నా దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడం ప్రజలపై భారంగా మారిందన్నారు. చేవెళ్ల 75వ సర్వే నంబర్‌లో నాలుగేళ్లుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి పట్టాలతో పాటు తాగునీరు, విద్యుత్, రహదారి, మొబైల్ టాయిలెట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. గతంలో పట్టాలు పొందిన వారికి ఇప్పటికీ స్థలాల పొజిషన్ చూపించలేదని, ప్రభుత్వం స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభులింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ, షాబాద్ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం, శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్, ఎండి. మక్బూల్ వడ్ల మంజుల, అంజయ్య ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బాబూరావు, శ్రీను, జలీల్, వెంకయ్య, రఘు, మధు, లలిత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నగర్‌లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**-అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**

**-భక్తిశ్రద్ధలతో మహోత్సవాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు**

కుత్బుల్లాపూర్, జూలై 1 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ బుధవారం చింతల్ సర్కిల్ పరిధిలోని గణేష్ నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదం స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి తమ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, మూడు రోజులపాటు నిర్వహిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. పోచమ్మ తల్లి దీవెనలు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందిస్తూ, వారి సేవాభావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లింగం యాదవ్, గెడ్డం రాజేందర్ రెడ్డి, దుర్గారావు, శరత్, బి. యాదగిరి, బాలకృష్ణ, వెంకటేష్ యాదవ్, నరసింహారెడ్డి తదితరులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్యుడే దైవం, కాపాడుకోవాలి!!

**- వైద్యుల సేవ ప్రపంచానికి ఆదర్శం**

**- డాక్టర్లు సైతం మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి**

**- తెలంగాణ ప్లాంట్ సీజీఎం ముకుల్ రాయ్**



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 1 (విజన్ ఆంధ్ర): రామగుండంలోని ఎన్టీపీసీ ధన్వంతరి వైద్యశాల జాతీయ వైద్యుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించింది. "బియాండ్ ది మాస్క్: హూ హీల్స్ ది హీలర్స్" అనే ప్రత్యేక భావంతో జరిగిన ఈ కార్యక్రమం వైద్యుల సేవలను, వారి మానసిక వేదనను సమాజానికి తెలియజేసింది. తెలంగాణ ప్లాంట్ సీజీఎం ముకుల్ రాయ్ ముఖ్య అతిథిగా విచ్చేసి వైద్యుల కృషిని ప్రశంసించారు. మనీష్ అగర్వాల్ హాజరై వైద్య వృత్తి పవిత్రతను వివరించారు. ప్రభుత్వ సాధారణ వైద్యశాల ముఖ్య నివాస వైద్య అధికారి డాక్టర్ కృపా బి ప్రత్యేక అతిథిగా పాల్గొని తన అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమం మొక్కలు నాటడంతో ప్రారంభమై ప్రాణానికి, ప్రకృతికి ఉన్న బంధాన్ని చాటింది. ముఖ్య వైద్య అధికారి స్వాగతం పలుకుతూ వైద్యుల రేయింబవళ్ల శ్రమను కొనియాడారు. ప్రఖ్యాత వైద్యుడు బిధాన్ చంద్ర రాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. వైద్యుల త్యాగం, సమాజ ఆరోగ్య పరిరక్షణలో వారి పాత్రను తెలిపే ప్రత్యేక చిత్రాన్ని ప్రదర్శించి అందరి మనసులను తాకారు. మానసిక వైద్య నిపుణులు మాట్లాడుతూ, ఇతరులను కాపాడే వైద్యులు తమ మనసును కూడా కాపాడుకోవాలని హితవు పలికారు. మానసిక ఒత్తిడి నుండి బయటపడేందుకు విశ్రాంతి, కుటుంబంతో గడపడం ఎంత ముఖ్యమో వివరించారు. ముఖ్య అధికారులు, శాఖల పెద్దలు, దీప్తి మహిళా సమితి సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్యులకు అండగా నిలిచారు. కార్యక్రమం చివరన వైద్యుల కోసం ఆటపాటలు, సరదా కార్యక్రమాలు నిర్వహించి స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించారు. శస్త్ర చికిత్స గదిలోని ఒత్తిడిని మరిచి వైద్యులు కాసేపు ఆనందంగా గడిపారు. ప్రతి రోగి వెనుక ఒక వైద్యుడు, ప్రతి వైద్యుడి వెనుక ఒక కుటుంబం ఉందనే నిజాన్ని ఈ వేడుక గుర్తు చేసింది. వైద్యుల అంకితభావానికి, దయాగుణానికి, నిస్వార్థ సేవకు సమాజం తరపున చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. వైద్యులను కూడా సమాజం పట్టించుకోవాలని, వారి మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని ఈ సభ బలంగా చెప్పింది. రామగుండం ఎన్టీపీసీ వైద్యశాల ఈ కార్యక్రమం ద్వారా వైద్యుల శ్రేయస్సు కోసం కొత్త ఆలోచనలకు నాంది పలికింది. వైద్యుడు దైవంతో సమానమని చెప్పడమే కాదు, ఆ దైవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మనందరిదేనని చాటి చెప్పింది.

## ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ



దుద్యాల్ , జులై 01(విజన్ ఆంధ్ర): ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా బుధవారం దుద్యాల మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో బూత్ లెవల్ అధికారులు ఎన్యుమరేషన్ పత్రాలను (ఓటరు జాబితా ఫారాలు) ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారద ర్శకంగా నిర్వహించేందుకు గ్రామస్తులు బీఎల్ఎలకు సహకరించాలని కోరారు బీఎల్ లు ప్రతి ఓటరు ఇంటిని సందర్శించి వివరాలను సేకరించి అవసరమైన వివరాలను నమోదు చేస్తారని చెప్పా రు. అర్హులైన ప్రతి ఒకరు ఓటరు జాబితా సవరణ ప్రక్రియ విజయ వంతానికి తోడ్పడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు అరుణ శ్రీలత లక్ష్మయ్య మణికంఠ పాల్గొనడం జరిగింది

## పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు



జన్నారం, జులై 01 (విజన్ ఆంధ్ర) : పామాయిల్ సాగుపై వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జన్నారం మండలంలోని దేవునిగూడ గ్రామంలో బుధవారం రోజున పామాయిల్ తోటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రత్యేక అవగాహన స దస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాట్రిక్స్ కంపెనీ సీఈఓ ఉదయ్ కుమార్ హాజరై రైతులకు పామాయిల్ సాగు విధానాలు, యాజమాన్య పద్ధ తులు దాని ద్వారా లభించే లాభాలపై అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో, దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్నిచ్చే పామాయిల్ పంట వైపు రైతులు మొగ్గు చూపాలని ఆయన కోరారు. ఈ కా ర్యక్రమంలో మాట్రిక్స్ కంపెనీ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఎంబడి కవిత, గ్రామ రైతులు గుర్రం గోపాల్ రెడ్డి, కల్లెం బాబు రెడ్డి, కల్లెం తిరుపతి రెడ్డి, కల్లెం లచ్చి రెడ్డి, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, గుర్రం గంగారెడ్డి, కల్లెం ప్రవీణ్ రెడ్డి, తోట మధాకర్, ఆచే వెంకటేష్, ముని గెల భూచన్న, గూడ కిరణ్ తదితరులు పాల్గొన్నా రు.

## హనుమాజీపేట మాల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

వేములవాడ ఆర్ సి జూలై 1 (విజన్ ఆంధ్ర) : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామ మాల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా కళ్ళెట్ల సురేష్, గౌరవ ఉపాధ్యక్షుడిగా సంకసాల రాజేష్, అధ్యక్షుడిగా సుదమళ్ళ ఆనందం, ఉపాధ్యక్షుడిగా ముత్తయ్య, కోశాధికారిగా కల్లెట్ల నరేష్ కుమార్‌ను ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా సంకసాల శశాంక్, సంకసాల అశోక్, సంకసాల అనిల్, శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని, గ్రామంలోని మాల సంఘం సభ్యుల సంక్షేమం కోసం ఐకమత్యంతో పనిచేస్తామని తెలిపారు. ఈ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన సంఘం సభ్యులందరికీ నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది.

# జీవితంలో బాల్యం ఒక్కసారి మాత్రమే...

## జ్ఞాపకాలు మాత్రం శాశ్వతం



మనిషి జీవిత ప్రయాణంలో బాల్యం ఒక అమూల్యమైన అధ్యాయం. ఆ రోజులు తిరిగి రాకపోయినా, ఆ జ్ఞాపకాలు మాత్రం మనసులో ఎప్పటికీ చెరగని ముద్రగా నిలుస్తాయి. చిన్ననాటి అమాయకత్వం, స్నేహితులతో గడిపిన క్షణాలు, పాఠశాల జీవితం, గ్రామీణ ఆటపాటలు---ఇవన్నీ పెద్దయ్యాక కూడా మనసును తాకే మధుర అనుభూతులుగా మిగిలిపోతాయి.

ఒకప్పుడు గ్రామాల్లో సాయంత్రం వేళ పిల్లల కేరింతలతో వీధులు కళకళలాడేవి. కబడ్డీ, కోకో, గిల్లీదండా, దాగుడుమూతలు వంటి సంప్రదాయ ఆటలు ప్రతి బాలుడి జీవితంలో భాగంగా ఉండేవి. పాఠశాల ముగిసిన వెంటనే పుస్తకాలను పక్కన పెట్టి స్నేహితులతో మైదానాల్లో పరుగులు తీసే ఆనందం మాటల్లో చెప్పలేనిది.

వర్షం పడితే కాగితపు పడవలు వదలడం, చెట్లెక్కి పండ్లు కోయడం, కాలువల్లో నీటితో ఆడుకోవడం, అమ్మమ్మ--తాతయ్య చెప్పే కథలు వినడం వంటి అనుభవాలు బాల్యాన్ని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ఆ రోజుల్లో సాంకేతికత తక్కువైనా ఆనందం మాత్రం ఎక్కువగా ఉండేది.

కానీ నేటి ఆధునిక యుగంలో పరిస్థితులు మారిపోయాయి. మొబైల్ ఫోన్లు, వీడియో గేమ్స్, టీవీ, ఇంటర్నెట్ ప్రభావంతో పిల్లలు బహిరంగ ఆటలకు దూరమవుతున్నారు. స్నేహితులతో కలిసి మైదానాల్లో ఆడే సమయం తగ్గిపోవడంతో బాల్యంలోని సహజ ఆనందం క్రమంగా మసకబారుతోందని విద్యావేత్తలు, మానసిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదగాలంటే ఆటలు, ప్రకృతితో అనుబంధం, కుటుంబ సభ్యులతో గడిపే సమయం ఎంతో అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను కేవలం డిజిటల్ ప్రపంచానికే పరిమితం చేయకుండా, సంప్రదాయ ఆటలు, బహిరంగ కార్యకలాపాలవైపు ప్రోత్సహించాలని వారు అభిప్రాయపడుతున్నారు.

కాలం ఎంత మారినా బాల్యం మాత్రం ప్రతి మనిషి జీవితంలో అత్యంత విలువైన దశగా నిలుస్తుంది. జీవితం ఎంత పెద్దదైనా, ఆ చిన్ననాటి జ్ఞాపకాలు మాత్రమే మనసుకు నిజమైన ఆనందాన్ని, ప్రశాంతతను అందిస్తాయి. అందుకే అంటారు---

లి“జీవితంలో బాల్యం ఒక్కసారి మాత్రమే వస్తుంది... జ్ఞాపకాలు మాత్రం శాశ్వతంగా నిలుస్తాయిలి .”

– కె కనక రాజ్ గౌడ్ పెద్ద శంకరంపేట్

## భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇంటి నెంబర్లు, పట్టాలు వెంటనే ఇవ్వాలి

**- సోతుకు ప్రవీణ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**

**- సిపిఐ కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తత సిపిఐ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు**



భూపాలపల్లి జిల్లా జులై 01 ( విజన్ ఆంధ్ర ) పట్టణంలోని సర్వే నంబర్--280లో గత నాలుగు సంవత్సరాలుగా నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న భగత్ సింగ్ కాలనీ నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించడం దారుణమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భగత్ సింగ్ కాలనీ వాసులతో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.

నివాస హక్కు కోసం ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, వినతిపత్రాలు సమర్పించినా, ఆందోళనలు నిర్వహించినా పాలకులు స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇంటి పట్టాలు, ఇంటి నెంబర్లు ఇవ్వకుండా వందలాది మంది నిరుపేదలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆరోపించారు.

భగత్ సింగ్ కాలనీ ప్రజలకు వెంటనే ఇంటి పట్టాలు, ఇంటి నెంబర్లు మంజూరు చేయడంతో పాటు మంచినీటి సౌకర్యం, విద్యుత్, సైడ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తక్షణమే స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు.

సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొంతసేపు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న వారిపై అరెస్టులు చేయడం సమస్యలకు పరిష్కారం కాదని, భగత్ సింగ్ కాలనీ ప్రజలకు న్యాయం జరిగే వరకు సిపిఐ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని సోతుకు ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్, నూకల చంద్రమౌళి,వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసఫ్, ఎండి యాకుబ్ పాషా,గోలి లావణ్య, గోనెల తిరుపతి, పీక రవికాంత్, ఉల్లెరావు బన్నీ, రమ్య చారి, పల్లెల రజిత, గంప శ్రావణి, ఇటుకల శ్రీలత, పెద్దమాముల సంధ్య, గడ్డం స్వరూప పోతుగంటి స్వప్న, వాసం రజిత, పాండవుల రాజేశ్వరి, కట్టెకోళ్ల భారతి సంపత్, కంకల గట్టయ్య, బట్టు శ్రీనివాస్, వంగరి రాంబాబు, యాతం మల్లేష్, దుర్గయ్య రాజు తదితరులు, భగత్ సింగ్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ట్రైనీ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శన....

కారేపల్లి,జూలై 1 (విజన్ ఆంధ్ర) : సింగరేణి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని మంగళవారం ఖమ్మం ట్రైనీ కలెక్టర్ పారిస్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ తో పలు అంశాలపై ముచ్చటించారు. మండల స్థాయిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయా,సంక్షేమం పట్ల అవలంబిస్తున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.ఈజీఎస్ (ఉపాధి) కార్యాలయంలోని పలు ఫైల్స్ తనిఖీ చేసి,సమాచారాన్ని ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు.అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి అడ్మిషన్, ఉతిన్నత శాతాన్ని ప్రిన్సిపాల్ ఎన్ విజయకుమారిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 23 కళాశాలలో ఉత్తీర్ణత శాతంలో మొదటి స్థానంలో ఉన్నందున ప్రిన్సిపాల్ ను అభినందించారు. కళాశాలలోని అన్ని తరగతులను,విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి సుముకతను వ్యక్తపరిచారు. విద్యార్థుల క్రమశిక్షణలోను,ఉత్తీర్ణత శాతంలోనూ అధ్యాపక బృందం కృషి హర్షనీయమని అన్నారు.ట్రైని కలెక్టర్ వెంట ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్,హౌసింగ్ ఏఈ నాగేంద్రబాబు తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్‌పూర్, జూలై 01, (విజన్ ఆంధ్ర) :పేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 06గురు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 6లక్షల 696 రూపాయలు, 37మంది సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 13లక్షల 62వేల 700రూపాయల చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, సన్నాలకు బోనస్, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ధాన్యంకు మద్దతు ధర అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మహిళా సాధికారాతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణి, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో నెలకు సుమారు 150 సిఎంఆర్ఎఫ్, 50 కుటుంబాలకు ఎల్ఓసిల ద్వారా కోటి రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స కోసం వైద్య ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడికి 18 మేకలు బలి

**- బాధిత రైతుకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా కృషి చేస్తాం**

**- మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి**



చేవెళ్ల, జూలై 01 (విజన్ ఆంధ్ర) : వీధి కుక్కల బెడదతో పశువుల పెంపకందారులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని బాధిత రైతుకు ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా కృషి చేస్తాం అని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని చేవెళ్ల గ్రామానికి చెందిన రైతు కిష్టయ్యకు చెందిన మేకల మందపై మంగళవారం అర్ధరాత్రి వీధి కుక్కలు గుంపుగా దాడి చేసి 18 మేకలను పొట్టనపెట్టుకున్నాయి. ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో మందలోని మిగిలిన సుమారు 200 గొర్రెలు భయంతో పరుగులు తీసి రైతు ఇంటి వద్దకు చేరుకోవడంతో వాటికి ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్‌తో కలిసి ఘటనాస్థలాన్ని పరిశీలించి బాధిత రైతును పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వీధి కుక్కల సమస్య నివారణకు సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు చేపడతామని, బాధిత రైతుకు ప్రభుత్వ నష్టపరిహారం అందేలా తన వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. తన కళ్లముందే మేకలు మృతి చెందడంతో తీవ్ర ఆవేదనకు గురైన రైతు కిష్టయ్యకు స్థానికులు ధైర్యం చెప్పారు.

# ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూళ్లను తనిఖీ చేసిన సర్పంచ్ స్వప్న భాస్కర్

గోపాలపేట జూలై 1 (విజన్ ఆంధ్ర) : గోపాలపేట గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాలలో ఉన్నటువంటి వసతులను మరియు పిల్లలకు నాణ్యమైన విద్యను కుల మత బేధాలు లేకుండా పిల్లలందరినీ సమానంగా చూడాలని సూచించారు ఇందులో గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు

# టేకులబస్తిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం...

బెల్లంపల్లి జూలై 1 విజన్ ఆంధ్ర :బెల్లంపల్లి పట్టణంలోని 15వ వార్డు టేకులబస్తిలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కౌన్సిలర్ చింతల వసంత ఆధ్వర్యంలో బూత్ నంబర్--99 వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, టీపీసీసీ సభ్యుడు చిలుముల శంకర్ పాల్గొని ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు నమోదు దరఖాస్తులు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు అత్యంత విలువైనదని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన ఈ రాజ్యాంగ హక్కును ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాలని కోరారు. టేకులబస్తి గత కొన్నేళ్లుగా అభివృద్ధిలో వెనుకబడిందని, ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి -రమేష్ బాబు సహకారంతో వార్డులో అవసరమైన అభివృద్ధి పనులను చేపడతామని కౌన్సిలర్ చింతల వసంత తెలిపారు. కార్యక్రమంలో టేకులబస్తి ఇన్‌చార్జి కన్నూరి వెంకటేష్, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆనంద్ దేవసాని, బొల్లి వంశీ, బూత్ స్థాయి ప్రతినిధి లోకేష్, బూత్ స్థాయి అధికారి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించారా..?

టేకులపల్లి, జూలై 01 (విజన్ ఆంధ్ర) : టేకులపల్లి మండలంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ( ఎం పి పి ఎస్)కు అతి సమీపంలో ప్రైవేట్ మాంటిస్సోరి పాఠశాల నిర్వహణ సాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ మౌలిక వసతులను మెరుగుపరుస్తున్న తరుణంలో, అదే ప్రాంతంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విస్తరిస్తుండటంపై విద్యావేత్తలు, ప్రజాసంఘాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తరగతులు, మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు వంటి సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ, ప్రైవేట్ పాఠశాలలు చిన్నారులను ఆకర్షించే విధంగా ప్రచారం నిర్వహిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఉపాధ్యాయ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.మరోవైపు, ప్రైవేట్ మాంటిస్సోరి పాఠశాల ఏర్పాటు వెనుక అన్ని నిబంధనలు పాటించారా అనే ప్రశ్న కూడా ఉత్పన్నమవుతోంది. విద్యాశాఖ అనుమతులు, భవన భద్రతా ప్రమాణాలు, ఆట స్థలం, విద్యార్థుల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లు, అగ్నిమాపక శాఖ ధ్రువీకరణ వంటి అంశాలపై స్పష్టత అవసరమని స్థానికులు కోరుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?

ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వహణపై పర్యవేక్షణ చేయాల్సిన విద్యాశాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు మంజూరు చేసే సమయంలో స్థానిక పరిస్థితులు, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల పరిస్థితి, విద్యార్థుల అవసరాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారా అనే విషయంపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రభుత్వ విద్య పరిరక్షణకు చర్యలు అవసరం..?



గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రధాన ఆధారం. అలాంటి పాఠశాలలకు సమీపంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విస్తరించడం వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని విద్యా హక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖలు పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.



# గంగారంతండా ప్రభుత్వ పాఠశాల పున:ప్రారంభం

**- ప్రభుత్వ పాఠశాల్లోనే పిల్లలను చేర్పించాలి...**

**- మండల ఎంఈఓ దుగ్గిరాల జయరాజు**

**- పాఠశాల అభివృద్ధికి సహకరిస్తాం: సర్పంచ్ కిరణ్**

కారేపల్లి,జూలై 1 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని,విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని మండల విద్యాశాఖ అధికారి జయరాజు అన్నారు.మంగళవారం స్థానిక సర్పంచ్ నూనావత్ కిరణ్ తో కలిసి పాఠశాలను ఆయన పున:ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ..విద్యార్థుల కొరతతో 2018వసంవత్సరంలో మూతబడి,అప్పటి ఉపాధ్యాయులు పాఠశాలను మళ్లీ తిరిగి ప్రారంభించాలని ప్రయత్నించినప్పటికీ తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపేందుకు ముందుకు రాకపోవడంతో ప్రారంభానికి నోచుకోలేదన్నారు.సర్పంచ్ కిరణ్ చొరవతో గ్రామస్తుల ప్రోత్బలంతో మరల స్కూలు పున ప్రారంభం కావడం హర్షించదగ్గ విషయమని అన్నారు.ప్రస్తుతం ఐదుగురు విద్యార్థులు ఉన్నారని,ఈ పాఠశాలకు ప్రస్తుతం ఉపాధ్యాయులు లేనందున డిప్యూటేషన్ పై ఒకరిని ఏర్పాటు చేశామన్నారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి బియ్యం ఇతర సౌకర్యాలు కల్పించామన్నారు.తల్లిదండ్రులు అధైర్య పడవద్దని పాఠశాల నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు.పాఠశాల చుట్టూ ప్రహరీనీ సైతం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ నునావత్ కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు,మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు కల్పిస్తుందని,అంతేకాకుండా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య శైలజ,భూక్య రవి నాయక్,నూనావత్ శ్రీను,లకుపతి,చిట్టిబాబు,సి ఆర్పి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

**భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు - పద్మ దంపతులు..**



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి, పుల్లూరి రామయ్య పల్లి భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పుల్లూరి రామయ్యపల్లి వార్డులో నిర్వహించిన భూలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరైన భక్తులకు,గ్రామ ప్రజలకు పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు. భూలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు పుల్లూరు రామయ్యపల్లి వార్డు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్న ఎమ్మెల్యే గారు, గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. పుల్లూరు రామయ్య పల్లి గ్రామంలో సుమారు నాలుగు కోట్ల రూపాయలతో పెద్దమ్మతల్లి దేవాలయం, లక్ష్మీ దేవర దేవాలయం,అంతర్గత రోడ్లు, వివిధ అభివృద్ధి పనులకు వెచ్చించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ శ్రీ బుర్ర కొమురయ్య గౌడ్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకు బిఎల్వో ఎన్యూమరేషన్ ఫారం అందజేత

పరిగి, జూలై 01(విజన్ ఆంధ్ర ): ఓటరు నమోదు, వివరాల సరిదిద్దడం కోసం ఎస్ఐఆర్ సర్వే ఎంతో ముఖ్యమని, ఎన్యూమరేషన్ ఫారాలను నింపడం వల్ల ఓటరు జాబితా పారదర్శకంగా మరియు కచ్చితంగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో మాజీ ఎమ్మెల్యేకు ఎన్యూమరేషన్ ఫారాలను బిఎల్వో మహేందర్ అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను పారదర్శకంగా, పటిష్టంగా మార్చేందుకు బోగస్ ఓట్ల నిర్మూలన లక్ష్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.ఓటర్ జాబితా ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలందరికి బిఎల్వోలు అవగాహన కల్పించాలని సూచించారు.

# ఎంపీ నిధులతో హ్యాండ్ బోర్ మంజూరు

**-- సర్పంచ్ వరలక్ష్మి రాజులచే శంకుస్థాపన...**



కారేపల్లి,జులై 1 (విజన్ ఆంధ్ర) : సింగరేణి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలన్నదే ఖమ్మం ఎంపీ రఘురామ్ రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు.కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచయతీ పరిధిలోని అలియాతండాలో ఎంపీ నిధులతో మంజూరైన హ్యాండ్ బోర్ శంకుస్థాపన స్థానిక సర్పంచ్ వరలక్ష్మి రాజు చేతుల మీదుగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో మంచినీటి ఎద్దడినీ దృష్టిలో ఉంచుకొని సర్పంచ్ వరలక్ష్మి ఎంపీని కోరడంతో తక్షణమే హ్యాండ్ బోర్ మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధికి ఇప్పటికే కొన్ని నిధులను మంజూరు చేయటం జరిగిందని,రానున్న రోజుల్లో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యంగా మరిన్ని నిధులను మంజూరు చేయనున్నట్లు తెలిపారు.సంక్షేమ పథకాలతో అభివృద్ధి దిశగా సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ వరలక్ష్మి రాజు,మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్,ఉప సర్పంచ్ పొడుగు విజయ,కాంగ్రెస్ నాయకులు గూగులోత్ సంతోష్ నాయక్,పొంగులేటి యూత్ లీడర్ జర్పుల ధోని నాయక్,వార్డు మెంబర్లు ధరావత్ రమేష్ నాయక్,ఇస్లావత్ హనుమాన్ నాయక్,లకావత్ రాజేష్,ధారావత్ కార్తీక్,ధరావత్ మాన్సింగ్,ధారావత్ సక్రు,ధారావత్ రాంజీ,బానోత్ రాంజీ,ఇస్లావత్ వీరు నాయక్,ఉడుగుల వెంకటేశ్వర్లు,బోడ సెట్ రామ్,రెడ్డబోయిన జగ్గయ్య,గుంపిటి నాగేశ్వరరావు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్‌లో ప్రభుత్వ ఉత్తర్వులు బేఖాతరు !

**- ఉపాధ్యాయులు, పెన్షనర్లకు మెడికల్ రీయింబర్స్‌మెంట్‌లో తీవ్ర అన్యాయం**

**- రిటైర్డ్ ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి**




అక్కన్నపేట జూలై 1 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం దూరదృష్టితో జారీ చేసిన అనేక ప్రభుత్వ ఉత్తర్వులు అన్ని శాఖల్లో అమలవుతున్నప్పటికీ, పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్‌లో మాత్రం వాటి అమలు ప్రశ్నార్థకంగా మారింది. ముఖ్యంగా మెడికల్ రీయింబర్స్‌మెంట్ విషయంలో అధికారులు అవలంబిస్తున్న వైఖరి తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.74 (15-03-2005) పేరా 9(26), జీవో నెం.77 (14-07-2022) ప్రకారం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తమ సొంత ఖర్చులతో ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకున్నప్పటికీ, ప్రభుత్వ మెడికల్ రీయింబర్స్‌మెంట్‌కు అర్హులేనని స్పష్టంగా పేర్కొంది. అయితే ప్రైవేట్ ఇన్సూరెన్స్ ద్వారా పొందిన మొత్తాన్ని మినహాయించి మిగిలిన వైద్య ఖర్చులకు మాత్రమే రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందని కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది.

అయితే ఈ స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ, పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ అధికారులు "ప్రైవేట్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకున్నారు" అనే కారణంతో అనేక ఫైళ్లను తిరస్కరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ గుర్తింపు లేని ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన సందర్భాల్లో కూడా ప్రభుత్వం జీవో 74 పేరా 9(9), జీవో 105 (07-04-2007), జీవో 68 (28-03-2011) ద్వారా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ప్రాణాపాయ పరిస్థితుల్లో చికిత్స పొందినట్లయితే అటువంటి కేసులకు కూడా రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందని పేర్కొన్నప్పటికీ, డైరెక్టరేట్ అధికారులు ఈ నిబంధనలను కూడా పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు తమ ఫైళ్లు రెండోసారి పంపినా తిరిగి రిటర్న్ అవుతున్నాయని వాపోతున్నారు. వైద్యం కోసం లక్షల రూపాయలు అప్పులు చేసి చికిత్స చేయించుకున్న ఉపాధ్యాయులు, వృద్ధ పెన్షనర్లు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు పడుతున్నారు.

ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ సంఘాలు, బాధితులు ప్రభుత్వాన్ని మూడు అంశాలపై తక్షణ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు:

1. ఇప్పటివరకు ఎన్ని మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఫైళ్లు రిటర్న్ అయ్యాయి?
2. ప్రైవేట్ ఇన్సూరెన్స్ ఉందనే కారణంతో ఎన్ని ఫైళ్లు తిరస్కరించబడ్డాయి?
3. అత్యవసర పరిస్థితుల్లో గుర్తింపు లేని ఆసుపత్రుల్లో చికిత్స పొందిన కేసుల్లో ఎన్ని క్లెయిమ్‌లు తిరస్కరించబడ్డాయి?

ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయకుండా ఉపాధ్యాయులు, పెన్షనర్లను ఇబ్బందులకు గురిచేస్తున్న బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుని ఉన్నత స్థాయి విచారణ జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు మూడోకన్నుల పనిచేస్తాయి

## - హుస్నాబాద్ ఏసీపీ ఎస్. సదానందం




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 1 : సిద్దిపేట జిల్లా సీపీ రష్మీ పెరుమాళ్ చేపట్టిన సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున హుస్నాబాద్ మండలంలోని మూడు గ్రామాలైన గాంధీనగర్, మాలపల్లి, మడదలలో మొత్తం 36 నూతన సీసీ కెమెరాలను హుస్నాబాద్ ఏసీపీ ఎస్.సదానందం ప్రారంభించినారు. ఈ సందర్భంగా సీఐ కొంద్రు శ్రీను, ఎస్ఐ పి.లక్ష్మా రెడ్డి మరియు సర్పంచ్లు పోలు సంపత్, వెన్న స్వర్ణలత, బంటు సంపత్,ఉప సర్పంచ్లు, పంచాయతీ సెక్రటరీలు,పాలక వర్గం, గ్రామస్తులు హాజరయ్యారు.అనంతరం గాంధీనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన 16 సోలార్ సీసీ కెమెరాలు, మాలపల్లిలో 10 సోలార్ కెమెరాస్ మరియు మడద గ్రామంలో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను ఏసీపీ ప్రారంభించారు.ఏసీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు మూడో కన్నులా పనిచేస్తాయని, నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ "సురక్ష నేత్ర" కార్యక్రమం ద్వారా కాలనీలు, ప్రధాన కూడళ్లు మరియు గ్రామాల్లో నిరంతర నిఘా కొనసాగించబడుతుందన్నారు. తమ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని ప్రజలకు ఏసీపీ విజ్ఞప్తి చేశారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ, డీఎస్పీ లు



భూపాలపల్లి జిల్లా జులై 01(విజన్ ఆంధ్ర ) జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గౌరవనీయులు శ్రీ జె. జీవన్ కుమార్ గారిని జిల్లా అదనపు కలెక్టర్ ఎల్. విజయలక్ష్మి, అదనపు ఎస్పీ ఏ.నరేష్ కుమార్ మరియు భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలకు సమర్థవంతమైన న్యాయ సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ పలు అంశాలపై వారు చర్చించారు.

# ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలి

**-కొత్త పథకం ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ డిమాండ్**

**-బాచుపల్లిలో ధర్నా.. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

**-డిమాండ్లు నెరవేరకుంటే ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక**

బాచుపల్లి, జూలై 1 విజన్ ఆంధ్ర: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగిస్తూ మరింత బలోపేతం చేయాలని, దాని స్థానంలో కొత్త పథకాన్ని తీసుకురావాలనే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం బాచుపల్లి మండలంలోని ప్రగతి నగర్ ఏనుగుల బొమ్మ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర అశోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎర్ర అశోక్ మాట్లాడుతూ, గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, దళితులు, ఆదివాసీలు, ఇతర బలహీన వర్గాలకు ఉపాధి భద్రత కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టం దేశంలో అత్యంత కీలకమైన సంక్షేమ చట్టమని అన్నారు. దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించిన ఈ హక్కును బలహీనపరిచే చర్యలు గ్రామీణ కుటుంబాల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. చట్టాన్ని రద్దు చేయడం లేదా కొత్త పథకంతో భర్తీ చేయడం కాకుండా తగిన నిధులు కేటాయించడం, అందరికీ పని కల్పించడం, సకాలంలో వేతనాలు చెల్లించడం, పనిదినాలను పెంచడం వంటి చర్యల ద్వారా ఉపాధి హామీ చట్టాన్ని మరింత బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీపై దాడి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని, వ్యవసాయ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తుందని అన్నారు. అదేవిధంగా మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ, ప్రజా వ్యతిరేక విధానాలను రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టానికి తగిన నిధులు కేటాయించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించాలని, వేతనాలను సకాలంలో చెల్లించాలని, చట్టాన్ని బలహీనపరిచే అన్ని చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్లు నెరవేర్చని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్మికులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాబ్లీ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేత...



బోధన్,జూలై 01(వవిజన్ ఆంధ్ర) : మహారాష్ట్రలోని నాందేడ్? జిల్లా ధర్మాబాద్? సమీపంలో గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను బుధవారం తెరిచారు. మహారాష్ట్ర తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు, కేంద్రజల వనరుల శాఖ అధికారుల సమక్షంలో గేట్లను ఎత్తారు. ప్రతి ఏడాది జూలై 1న బాబ్లీగేట్లు ఎత్తి అక్టోబర్ 28న మూసివేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్న నేపథ్యంలో ప్రాజెక్టుకు సంబంధించిన 14 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో దిగువకు 0.2 టీఎంసీల నీరు ఎస్సారెస్పీ వైపు వస్తోంది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వాటర్ కమిషన్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చరణ్, జూనియర్ ఇంజినీర్లు సాయి ప్రణీత్, ప్రకాష్, మహారాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు బన్సోడ్, ఓటే?దార్, గవాయి, ఎస్సారెస్పీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కొత్త రవి, శ్యాం కుమార్, విన్యాస్ రెడ్డి లు ఉన్నారు.

# ప్రజల విశ్వాసమే పెద్ద పురస్కారం..

**- జీడిమెట్లలో ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ సేవలకు ప్రశంసల జల్లు**

**-రెండేళ్లుగా సమర్థవంతమైన పోలీసింగ్తో ప్రజల మన్ననలు**

**-ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందనతో ప్రత్యేక గుర్తింపు**

కుత్బుల్లాపూర్, జూలై 1 (విజన్ ఆంధ్ర): ప్రజలకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా, చట్ట పరిరక్షణే కర్తవ్యంగా భావించి రెండేళ్లుగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ ప్రజల విశ్వాసాన్ని పొందారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బాధితులకు తక్షణ న్యాయం, మానవీయ పోలీసింగ్తో ఆయన ప్రజలకు మరింత చేరువయ్యారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన గడ్డం మల్లేష్, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఘటనలను ముందుగానే అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. మహిళలు, వృద్ధులు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితులకు వెంటనే సహాయం అందిస్తూ పోలీసులపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా నిరంతరం కృషి చేశారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించడం ద్వారా సమర్థ అధికారిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.
ప్రజల భద్రత, సంక్షేమం, న్యాయ పరిరక్షణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమనే భావనతో సేవలందిస్తున్న గడ్డం మల్లేష్, చట్ట అమలుతో పాటు మానవీయ కోణానికి సమాన ప్రాధాన్యం ఇస్తున్నారు. అందుకే ఆయన సేవలను స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు ప్రశంసిస్తున్నారు.
ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, "ప్రజలు నాపై ఉంచిన విశ్వాసం నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తుందన్నారు. ప్రజల సహకారం లేకుండా సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యం కాదన్నారు. ప్రతి బాధితుడికి న్యాయం అందించేందుకు, ప్రతి పౌరుడు భద్రంగా జీవించేలా శాంతిభద్రతలను కాపాడేందుకు మా బృందం అంకితభావంతో పనిచేస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తాం" అని పేర్కొన్నారు.
జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండేళ్లుగా ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థ నాయకత్వాన్ని ప్రదర్శించిన ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ సేవలు పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు భరోసాగా, బాధితులకు అండగా, న్యాయ పరిరక్షణలో ఆదర్శ అధికారిగా ఆయన కొనసాగాలని స్థానికులు ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు.



# సీతారాంపురం గ్రామానికి రోడ్డు నిర్మాణానికై సిపిఎం



వెంకటాపురం జూలై 01 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని మారుమూల గ్రామమైన సీతారాంపురం గ్రామానికి రోడ్డు, వాగులపై వంతెనలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీతారాంపురం పార్టీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎన్టీఆర్ సెంటర్ నుండి బస్టాండ్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు.అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాలకు కోట్లు ఖర్చు పెడుతున్నామని చెప్పే మాట ఎంత నిజమో సీతారాంపురం గ్రామ పరిస్థితి చూస్తే అర్థమవుతుందని ఎద్దేవా చేశారు.

50 సంవత్సరాలు పైగా 70 ఆదివాసీ కుటుంబాలు నివసిస్తున్న ఈ గ్రామానికి రోడ్ల సౌకర్యం లేకపోవడం, పూసు వాగు, ఓటిగుంట వాగుల వంతెన లేకపోవడం వర్షాకాలంలో ప్రజల కష్టాలు వర్ణనాతీతం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

6 కిలోమీటర్ల రోడ్డుకు, రెండు వంతెనల నిర్మాణానికిఔప్రభుత్వం దగ్గర నిధులు లేవని ప్రశ్నించారు .రోడ్ల నిర్మాణానికి ఫారెస్ట్ డిపార్టుమెంటును అడ్డుగా చూయించటం సరైనది కాదని అన్నారు

కర్రెగుట్టలలో రోడ్ల నిర్మాణానికి ఫారెస్ట్ అధికారులు ఎలాగైతే అనుమతులు ఇచ్చారు, సీతారాంపురం గ్రామానికి రోడ్డు నిర్మాణానికి అలాగే అనుమతిలిచ్చి తిరిగిన ప్రజల వ్యాధులను అర్థం చేసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్డు సౌకర్యాలు లేక, వర్షాకాలంలో వాగులు పొంగి, ప్రజలు అనారోగ్య సమస్యలతో చనిపోయిన సందర్భాన్ని గుర్తు చేశారు .ఎమ్మెల్యే ఆదివాసి కు అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని ఆరోపించారు, రోడ్డు, వంతెల్ల నిర్మాణం పూర్తయ్య వరకు పోరాటాలు ఉద్యమాలు సాగిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు, జిల్లా కమిటీ సభ్యులు వంకా రాములు, కట్ల నరసింహాచారి, మండల కమిటీ సభ్యులు కాపుల వెంకటేశ్వర్లు, కంటి వెంకయ్య, కంతం సత్యం, గొంది రమణయ్య, గ్రామస్తులు కురుసం మల్లయ్య, మేడం నగేష్, శంకరు రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# రూ.12 కోట్ల వ్యయంతో అత్యాధునిక ఎం.ఆర్.ఐ యంత్రం

## భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎం.ఆర్.ఐ పరికరాన్నిజిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి జిల్లా జులై 01 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.12 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎం.ఆర్.ఐ (వీ=×) యంత్రాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ప్రారంభించారు.ఈ ఎం.ఆర్.ఐ యంత్రాన్ని మంగళవారం హైదరాబాద్‌లో గౌరవ ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించగా, నేడు జిల్లా ఆసుపత్రిలో అధికారికంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ,భూపాలపల్లి జిల్లా ప్రజలు ఇకపై ఎం.ఆర్.ఐ పరీక్షల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలందరూ ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అదేవిధంగా ఆసుపత్రిలో సీటీ స్కాన్, వెంటిలేటర్ వంటి ఆధునిక వైద్య పరికరాలను కూడా ఏర్పాటు చేశామని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను ప్రజలు పూర్తిగా వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట ఆసుపత్రి సూపరింటెంట్ గారు, డి.ఎం.హెచ్.ఓ వైద్యశాఖ అధికారులు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ,భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ ,వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి కార్యాలయంలో ఏఐఐఈఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**- ఏఐఐఈఏ జండా ఆవిష్కరణ చేసిన యూనియన్ అధ్యక్షులు ఎస్. అశోక్ కుమార్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 1 : లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐఐఈఏ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో బుధవారం రోజున ఎల్ఐసి కార్యాలయంలో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎస్. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ జండా ఘనంగా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 1951 జులై 1వ తేదిన ఏఐఐఈఏ ఆవిర్భవించి 76 ఏండ్ల చరిత్ర ఉద్యోగుల పరిరక్షణకు అంకితమైన ఉద్యమం ప్రభుత్వ రంగ భీమా పరిరక్షణకు అంచెలంచలుగా నిబద్ధత ఉద్యోగుల మరియు సంస్థ సంక్షేమమే పరమ లక్ష్యముగా సాగుతున్న నిరంతర ప్రయాణం అన్నారు.త్యాగాలు దూరదృష్టి పోరాట స్ఫూర్తి వల్లే నేడు మనం అనేక హక్కులు సేవ నిబంధనలు గౌరవప్రదమైన ఉద్యోగ జీవితాన్ని అనుభవిస్తున్నామని తెలిపారు. ఆ మహనీయుల ఆశయాలను కొనసాగించడం కార్మిక హక్కులను కాపాడడం ప్రజల ప్రయోజనాలను రక్షించడం నేటి తరానికి ఉన్న చారిత్రక బాధ్యత అని ఈ సందర్భంగా అశోక్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి బ్రాంచ్ మేనేజర్ టి .వెంకటరమణ. ఏబీఎం అనిల్ కుమార్,యూనియన్ అధ్యక్షులు
అశోక్ కుమార్, వెంకట రాజం, నాగరాజు, కిషన్ అన్వేష్, శ్రీకాంత్, అవంతి, డివోలు జి.వీరన్న, రమేశ్,ముఖ్య అతిథులుగా గట్టు రాములు, వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.




# ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి

బోథ్, జూలై 1. (విజన్ ఆంధ్ర) : ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేయవద్దని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకుడు బోయిడి ఆకాష్ డిమాండ్ చేశారు.మంగళ వారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బోథ్ మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలను పాఠశాల ఆవరణలోనే విక్రయిస్తూ తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నాయని అన్నారు. తల్లిదండ్రులకు బయట మార్కెట్‌లో కొనుగోలు చేసుకునే అవకాశం ఇవ్వకుండా పాఠశాలల నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడం విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఐఐటీ ఫౌండేషన్ పేరుతో 3వ తరగతి విద్యార్థులకు సైతం రూ.27,000 వరకు అదనపు ఫీజులు వసూలు చేయడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. మూడో తరగతి విద్యార్థులకు ఇలాంటి కోర్సుల అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి కోర్సుల పేరుతో తల్లిదండ్రులను ఆకర్షించి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులపై విద్యాశాఖ సమగ్ర విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కేజీబీవీ హాస్టల్ ను తనిఖీ చేసిన తహసిల్దార్

సారంగాపూర్, జూలై 1 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సారంగాపూర్ తహసీల్దార్ విజయ్ కాంత్ రావ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ హాస్టల్ ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు అటెండెన్స్ రిజిస్టర్, స్టాక్ రూమ్, విద్యార్థులకు భోజనం అందించే వంటశాలను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని, మెనులో ఎలాంటి లోటు పోటు లేకుండా చూడాలని, ఆయన ప్రిన్సిపల్ అన్నపూర్ణ కు సూచించారు. అనంతరం ఆయన విద్యార్థులు కలిసి భోజనం చేశారు.

### జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి

# ఆలయ నూతన ఈవోకు ఘన సన్మానం

**-బీఆర్ఎస్ నాయకుడు కొలుకుల జైహింద్ మర్యాదపూర్వక అభినందనలు**

**- పాల్గొన్న పలువురు నాయకులు, భక్తులు**

జగద్గిరిగుట్ట, జూలై 1 (విజన్ ఆంధ్ర): జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన నూతన కార్యనిర్వాహణాధికారి (ఈవో)గా బాధ్యతలు స్వీకరించిన సతీష్‌ను బుధవారం బీఆర్ఎస్ నాయకుడు కొలుకుల జైహింద్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ఆలయ సమగ్ర అభివృద్ధికి నూతన ఈవో కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆలయ పురోగతికి తీసుకునే ప్రతి మంచి నిర్ణయానికి తన పూర్తి సహకారం, మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే, గతంలో ఈవోగా పనిచేసిన కృష్ణమాచార్యులు ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనలో చేసిన విశేష సేవలను ఆయన ప్రశంసించారు. నూతన ఈవో సతీష్ సారథ్యంలో ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్లు నరేందర్‌రెడ్డి, సుధాకర్‌రావు, నాయకులు నరసింహారెడ్డి, రాయి విఘ్నేష్, వేణుగౌడ్, మైలారం రాజు, సునీత, బత్తిని కళ్యాణ్, నరసయ్యతో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రస్తుతం ఉన్న కోర్టుస్థలంలోనే సబ్ కోర్టు నిర్మించాలి

## - హుస్నాబాద్ బిఆర్ఎస్ నాయకులు బోజు రవీందర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 1 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో అందరికి అందుబాటులో ప్రస్తుతం ఉన్న సబ్ కోర్టును జిల్లల గడ్డ శివారు ప్రాంతంలో తరలించడానికి ప్రయత్నాలు కోనసాగుతున్నాయని, అందరికీ అందుబాటులో ఉన్న ప్రస్తుతం ఉన్న కోర్టును ఎక్కడికి తరలించవద్దని, కోర్టును తరలించే ప్రయత్నాలను విరమించుకోవాలని బిఆర్ఎస్ నాయకులు బోజు రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దూరప్రాంత ప్రజలకు ముఖ్యంగా బెజ్జంకి, కోహెడ,హుస్నాబాద్ అక్కన్నపేట మండల ప్రజలు వివిధ కేసుల నిమిత్తం హుస్నాబాద్ కోర్టుకు పెద్ద సంఖ్యలో వస్తుంటారని పట్టణంలో ఇక్కడే అందరికీ కోర్టు అందుబాటులో, సౌకర్యముగా ఉంటుందన్నారు. జిల్లెల్లగడ్డ ప్రాంతంలో నిర్మాణం చేపట్టడంలో ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని, పట్టణానికి దూరమవుతుందని ప్రజలతో పాటు కోర్టు సిబ్బందికి ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. అదే స్థానికంగా ఉన్న కోర్టులో ఎకరం 32గుంటల భూమి దానిలో సబ్ కోర్టు నిర్మాణం చేయాలని హుస్నాబాద్ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారన్నారు.కోర్టు విషయంలో స్థానిక మంత్రి చొరవ తీసుకొని హుస్నాబాద్ అందరికీ అందుబాటులో ఉన్న ప్రస్తుతమున్న కోర్టు స్థలంలోనే సబ్ కోర్ట్ నిర్మించాలని హుస్నాబాద్ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.



# లంబాడల హక్కుల సాధనే లక్ష్యం

## - ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా సమ్మయ్య నాయక్

మల్హర్, జూలై 01 విజన్ ఆంధ్ర : కొడంగల్ వేదికగా జరిగిన లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) 30వ ఆవిర్భావ సభ మరియు నంగారాభేరి కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మల్హర్ రావు మండలం పెద్దతూండ్ల గ్రామానికి చెందిన ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా సమ్మయ్య నాయక్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడి జాతి హక్కుల సాధన కోసం, ఆత్మగౌరవం కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తండాల సమగ్ర అభివృద్ధి, ఎస్టీ రిజర్వేషన్ల అమలు, మరియు లంబాడీల రాజకీయ భాగస్వామ్యం కోసం ఎజెండాను ప్రకటించారు. కొడంగల్ గడ్డ నుండి లంబాడీల గళాన్ని బలంగా వినిపించినట్లు ఆయన పేర్కొన్నారు.

# మహిళా సాధికారత కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం...



**ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..**

బోధన్, జులై 01(విజన్ ఆంధ్ర) : మహిళల సంక్షేమం, ఆర్థిక పురోగతి, సామాజిక సాధికారత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే మహిళలకు రాజకీయంగా,ఆర్థికంగా పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. బుధవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మున్సిపల్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేసి మహిళలకు 150కుట్టు మిషన్ లు, 24,000చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ?కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందిస్తూ, వారు సొంతంగా వ్యాపారాలు ప్రారంభించేలా ప్రోత్సహిస్తోందన్నారు. విద్యా, ఆరోగ్య రక్షణకు పెద్దపీట ?బాలికల విద్యా శాతాన్ని పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక నివాస పాఠశాలలు (గురుకులాలు), కళాశాలలను ఏర్పాటు చేసిందని తెలిపారు. మహిళల అభివృద్ధి లేనిదే సమాజ అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాశంకర్, మోబీన్, తూము శరత్ రెడ్డి, పాషా, దాము తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా మెడికల్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..

భూపాలపల్లి జిల్లా జులై 01 (విజన్ ఆంధ్ర ) గణపురం మండలం చెల్పూర్ శివారులో ఉన్నటువంటి మెడికల్ కాలేజీలో డాక్టర్స్ డే సందర్భంగా మెడికో పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,సమాజానికి వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని అన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్యులు నిరంతరం అంకితభావంతో పనిచేస్తూ మానవాళికి విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వైద్య వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని, వైద్యులు ప్రజల ప్రాణాలను కాపాడే దేవుళ్లతో సమానమని పేర్కొన్నారు. భవిష్యత్తులో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం మెడికో పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే గారు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల అధ్యాపకులు,వైద్యులు,విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ లో తక్షణ ప్రవేశాలు

కాటారం డివిజన్ ప్రతినిధి, జూలై 1 (విజన్ ఆంధ్ర): టి.జి. పాలిసెట్-2026 ప్రవేశాల ప్రక్రియలో భాగంగా ఇంటర్నల్ స్లైడింగ్ పూర్తయిన నేపథ్యంలో, ప్రభుత్వ పాలిటెక్నిక్, కాటారంలో మిగిలిన సీట్ల భర్తీకి తక్షణ ప్రవేశాలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం కళాశాలలో అందుబాటులో ఉన్న ఖాళీ సీట్లు క్రింది విధంగా ఉన్నాయి. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సిఎస్ఈ) 15 మరియు మెకానికల్ ఇంజినీరింగ్ (ఎంఈ) 11 ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసిఈ) -15 సీట్లు టి.జి. పాలిసెట్-2026 లో అర్హత సాధించిన విద్యార్థులతో పాటు, పాలిసెట్ లో అర్హత సాధించని విద్యార్థులు, ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణులైన విద్యార్థులు కూడా స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ప్రిన్సిపాల్ డా. రాజ్ కుమార్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు జూలై 1 నుండి జూలై 3, 2026 వరకు కళాశాలలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూలై 4, 2026న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా స్వయంగా హాజరై, టి.జి. పాలిసెట్-2026 ర్యాంక్ కార్డు (అర్హత సాధించినవారికి), ఎస్.ఎస్.సి. మార్కుల మెమో, 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్ (టి.సి.), అవసరమైతే కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం తదితర అసలు ధ్రువపత్రాలతో పాటు వాటి జిరాక్స్ ప్రతులను తీసుకురావాలని కోరారు. తక్షణ ప్రవేశాల ద్వారా చేరిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వర్తించదని 6180 రూ. ఫీజు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు ప్రభుత్వ పాలిటెక్నిక్, కాటారం కళాశాలలో ఫోన్ నంబర్ 9010222167 లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ డా. ఎం. రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆదివాసీ గ్రామల్లో ఘనంగా ఆకాడి పండుగ వేడుకలు

గాదిగూడ, జులై 01(విజన్ ఆంధ్ర):ఆదివాసీ గ్రామాల్లో ఘనంగా ఆకాడి పండుగ వేడుకలు బుధవారం గాదిగూడ మండలంలోని లోకారి (బి) గ్రామ ఆదివాసీలు ఘనంగా ఆకాడి పండుగ వేడుకలు జరుపుకున్నారు.గ్రామ సమీప అటవీ ప్రాంతంలో అడవితల్లి,రాజుల దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అక్కడే వండిన అన్నంతో లడ్డు గోలాలు తయారు చేశారు.సంప్రదాయ రీతిలో పసుపుతో గీత వేసి పశువులకు రాజుల దేవతల చుట్టూ ఊరేగింపుగా తీసుకెళ్లి కాపరులకు నైవేద్యాన్ని అందిస్తారు.టేకు ఆకులతో సామూహిక భోజనాలు చేశారు. వానదైవం ఆశీస్సులు పొందెందుకు ఈ పూజలు చేస్తామని గ్రామ పటేల్ మెస్రం రూపుదేవ్ తెలిపారు.ఈ పండుగ వేడుకలలో మెస్రం రాజు దేవారి,మాడవి తానాజీ సర్పంచ్,పెందోర్ కిషన్,కినక శంభు,మాడావి భారత్,మెస్రం అంబాజీ,మేస్రం మోతిరం,గ్రామస్తులు చిన్న పెద్దలు పాల్గొన్నారు.



# డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రంతో రైతులకు మెరుగైన సేవలు

## - చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దౌల్తాబాద్,జూలై 1 (విజన్ ఆంధ్ర): వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు, సాంకేతిక సలహాలు ఒకేచోట అందించాలనే లక్ష్యంతో దౌల్తాబాద్ మండలంలోని ఇందుప్రియాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రాన్ని దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయ రంగంలో ఆధునిక సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ధ్రువీకరించిన ఎరువులు, నాణ్యమైన పురుగుమందులు మాత్రమే అందించాలని సూచించారు. వ్యవసాయంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు పరిచయం చేస్తూ పంటల దిగుబడులు పెరిగేలా సేవా కేంద్రాలు పనిచేయాలని ఆకాంక్షించారు. వ్యవసాయ వ్యయాన్ని తగ్గించి అధిక లాభాలు పొందేందుకు శాస్త్రవేత్తలు సూచిస్తున్న సాగు విధానాలను రైతులకు చేరవేయడంలో ఇలాంటి కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. రైతులు అవసరమైన ప్రతి వ్యవసాయ సామగ్రిని ఒకేచోట పొందేలా సేవలు అందించడం వల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుందని పేర్కొన్నారు. డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులతో పాటు పంటల సాగుపై నిపుణుల సలహాలు కూడా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రైతులు ఈ సేవలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లారెడ్డి,సర్పంచులు బండారు లాలూ,బొక్కల నాగరాజు,దాసు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పడాల మల్లేశం,సంపత్ రెడ్డి,లలిత కృష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలశేఖర్ రెడ్డి,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రాజేష్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాముని బాటలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలన...

### రావణుడి బాటలో బీజేపీ నాయకులు...

విజన్ ఆంధ్ర : నాగర్ కర్నూల్ : మూడు రోజులుగా బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ రాష్ట్ర పర్యటన అట్టర్ ఫ్లాప్ షో గా ముగిసింది...కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ అని నితిన్ నబీన్ ప్రకటించారు. అది బీజేపీ వల్ల కాదు.. ఎవరి వల్ల కాదు, తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి వస్తుందని కలలు కంటుంది.. తెలంగాణ లో బీజేపీ కి అవకాశం లేదు.. ఇక్కడ బీజేపీ మత రాజకీయాలు చెల్లవు .

రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అందరి సంక్షేమానికి అన్ని ప్రాంతాల అభివృద్ధి కి కృషి చేస్తున్నారు. రాముడి బాటలో పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించే సత్తా బీజేపీకి లేదు..

ఇచ్చిన మాట ప్రకారం పాలన సాగిస్తు ప్రజల మన్ననలు పొందుతున్న రేవంత్ రెడ్డి పాలన ను బీజేపీ విమర్శించడం వారి మూర్ఖత్వం..

40 ఏళ్లుగా అయోధ్య రామ మందిరం పేరు చెప్పుకుని రాజకీయాలు చేసిన బీజేపీ అక్కడే దేవుని సొమ్మును దిగమింగింది. పాప భీతి లేకుండా దేవుడి సొమ్ము మింగిన బీజేపీకి ఇక ముక్త భారత్ అవుతుంది..తెలంగాణ లో అధికారంలోకి రావడం కాదు దేశంలోనే బీజేపీ అడ్రెస్ లేకుండా పోతుంది.బీజేపీ అత్యున్నత స్థాయి లో ఉన్న అయోధ్యలోనే బీజేపీ పాలనలో ఉన్న రాష్ట్రంలో రాముడి సొమ్మును మింగిన బీజేపీ కి ఇంకా పుట్టగతులు ఉండవు..దేశంలో బీజేపీకి కాలం చెల్లిందని అయోధ్య లో ప్రతి ఒక్కరు అంటున్నారు.అవినీతి, నియంత పాలన అక్రమాలతో బీజేపి దేశంలో ఒక రావనసుర పాలన సాగిస్తోంది. బీజేపీ కి ఇవ్వే చివరి ఎన్నికలు.. ఇంకా బీజేపీ దేశంలో ఎంతో కాలం ప్రజలను మోసం చేసి పాలన సాగించలేదు.రాబోయే కాలం దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది..రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయం.. మల్లు రవి

## తుపాకీ వదిలి..

## నాగలి పట్టిన లక్ష్మి..

**అడవి బాట నుండి జీవన పోరాట బాట వైపు**

**సొంత ఊరికి చేరిన లొంగిపోయిన మాజీ మావోయిస్టు**



నేడు ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం రాళ్లాపురానికి చెందిన 28 ఏళ్ల పొడియం లక్ష్మి, కొన్నేళ్ల క్రితం కుటుంబాన్ని వదిలి అడవి బాట పట్టింది, మావోయిస్టు పార్టీలో చేరిన ఆమె, తన పట్టుదలతో భద్రాద్రి కొత్తగూడెం–అల్లూరి సీతారామరాజు (బీకే–ఏఎస్ఆర్) డివిజన్ కమిటీ సభ్యురాలి స్థాయికి ఎదిగింది,అయితే పరిస్థితుల్లో వచ్చిన మార్పులను గ్రహించిన లక్ష్మి, హింసకు స్వస్తి పలికి ఇటీవల డీజీపీ ఎదుట లొంగిపోయింది. ప్రస్తుతం ఆమె తన స్వగ్రామంలోని అమ్మమ్మ వద్ద ఆశ్రయం పొందుతూ, ప్రశాంత జీవనాన్ని గడుపుతోంది, కుటుంబానికి ఉన్న కొద్దిపాటి పోడు భూమిని నమ్ముకుని వ్యవసాయం చేస్తూ, అటవీ ఉత్పత్తులను సేకరిస్తూ స్వశక్తితో జీవనం సాగిస్తోంది

ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లక్షల రూపాయల రివార్డు అందితే, దానితో ఒక స్థిరమైన ఉపాధిని ఏర్పాటు చేసుకుంటానని లక్ష్మి తన ఆకాంక్షను వ్యక్తం చేస్తోంది, ఆయుధాలను వీడి, నాగలిని ఆయుధంగా మార్చుకుని లక్ష్మి సాగిస్తున్న ఈ కొత్త ప్రయాణం, అడవి బాటలో ఉన్న మరికొందరికి కూడా సరైన దిశానిర్దేశం చేస్తోంది.

# సింగరేణి అధికారుల దీక్షలకు బీజేపీ అండ!!

- కేంద్రం దృష్టికి డిమాండ్లు తీసుకెళ్తాం
- అధికారుల సంక్షేమమే సంస్థ అభివృద్ధికి బాట
- డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమానికి అండగా ఉంటాం
- బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి హామీ

పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 1 (విజన్ ఆంధ్ర) : సీఎంఓఏఐ సింగరేణి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్జీ–1 జీఎం కార్యాలయం ఎదుట కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకోగా, బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి దీక్షా శిబిరాన్ని సందర్శించి అధికారులకు సంఘీభావం ప్రకటించారు. దీక్షలో పాల్గొన్న అధికారులతో మాట్లాడి వారి సమస్యలు, పెండింగ్ డిమాండ్లపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సింగరేణి అధికారుల డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవేనని, కోల్ ఇండియాలో అమలవుతున్న పే అప్‌గ్రేడేషన్, పీఆర్పీ, ఇతర అలవెన్సులు సింగరేణి అధికారులకు కూడా వర్తింపజేయాలని కోరారు. మూడేళ్లుగా పీఆర్పీ బకాయిలు పెండింగ్‌లో ఉండటం అన్యాయమని తెలిపారు. సంస్థ అభివృద్ధిలో అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నందున వారి సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వేతన సవరణ అమలు, సేవా నిబంధనల సవరణ, పారదర్శక పదోన్నతులు, ఖాళీల భర్తీ, మెరుగైన వైద్య సదుపాయాలు, సంక్షేమ పథకాలు, పదవీ విరమణ అనంతర ప్రయోజనాల బలోపేతం వంటి అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. సమస్యలను చర్చల ద్వారానే పరిష్కరించాలని సూచిస్తూ, దీక్షలు మరింత కాలం కొనసాగకుండా యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అధికారుల సమస్యలను కేంద్ర బొగ్గు శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ తరఫున కృషి చేస్తామని, న్యాయం జరిగే వరకు తమ పూర్తి మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉద్యమంలో పాల్గొంటున్న అధికారులను అభినందించారు. అనంతరం సీఎంఓఏఐ ఆర్జీ–1 నాయకులు సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జాతీయ పార్టీ మద్దతుతో తమ ఉద్యమానికి మరింత బలం చేకూరిందని, డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు వెలకట్టలేనివి

### మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్ రావు

చర్ల, జూలై 1 (విజన్ ఆంధ్ర): జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు, ఆసుపత్రిలోని వైద్యులకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు, సమాజంలో ప్రాణదాతలైన వైద్యులను దైవంతో సమానంగా భావిస్తామని ఆయన కొనియాడారు, ముఖ్యంగా మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమిస్తూ, నిరుపేదలకు రాత్రింబవళ్లు అందుబాటులో ఉండి అందిస్తున్న వైద్య సేవలు ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు

ప్రస్తుత ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని చైర్మన్ స్పష్టం చేశారు, ప్రతి ఒక్కరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా అందాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు, ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పన, అత్యాధునిక వైద్య పరికరాల సమకూర్పు, అలాగే మందుల కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం నిరంతరం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వివరించారు, ఏజెన్సీ ప్రాంతాల్లోని వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని ఇర్ప



శ్రీనివాస్ రావు హామీ ఇచ్చారు. కరోనా వంటి విపత్కర కాలం నుండి నేటి వరకు ప్రజారోగ్య పరిరక్షణలో వైద్యులు ప్రదర్శిస్తున్న నిబద్ధత ప్రశంసనీయమని శ్రీనివాసరావు అన్నారు, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎంతో ఆప్యాయతతో మెరుగైన వైద్యం అందించి, ప్రభుత్వానికి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన వైద్యులను కోరారు, ఈ కార్యక్రమంలో న్యాయవాది పరిటాల సంతోష్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు...సాధుల్లా నగర్‌లో త్రీఫేజ్ విద్యుత్ వైర్ల సమస్య పరిష్కారం

మల్కాజిగిరి, జూలై 1,(విజన్ ఆంధ్ర): మౌలాలి సాధుల్లా నగర్‌లో త్రీఫేజ్ విద్యుత్ వైర్లు సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. ఈ కాలనీలో విద్యుత్ వైర్లు అస్తవ్యస్తంగా ఉండి ఇళ్లకు, మసీదుకు తాకుతూ, సుమారు 6 అడుగుల వెడల్పు ఉన్న రోడ్డులో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ సమస్య కారణంగా స్థానిక ప్రజలు గత కొంతకాలంగా ఆందోళనకు గురవుతూ అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని స్థానిక ప్రజలు మౌలాలి డివిజన్ కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసు కెళ్లగా, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహాయంతో బుధవారం మౌలాలి డివిజన్ అధ్యక్షులు వినోద్ యాదవ్, సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. సమస్యను పరిశీలించిన అనంతరం సుమారు 80 మీటర్ల మేర త్రీఫేజ్ కేబుల్‌లను ఏర్పాటు చేయడంతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. చాలా కాలంగా నెలకొన్న ఈ సమస్యకు పరిష్కారం లభించడంతో స్థానికులు, మైనంపల్లి హనుమంతరావుకు, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు షకీల్, సిద్ధిక్, కాలనీవాసులు మహమ్మద్ సాదిక్, సమీర్, ఇర్ఫాన్, మదర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తా

### డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

పాల్వంచ ప్రతినిధి జూలై 1(విజన్ ఆంధ్ర) :కొత్తగూడెం నియోజకవర్గంలో జర్నలిస్టులుఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావుఅన్నారు. బుధవారం పాల్వంచ బి.సి.ఎం రోడ్ లోని ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ టి.యు.డబ్ల్యూ.జె కొత్తగూడెం డివిజన్ మహాసభను నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న జర్నలిస్టు నాయకులను కొత్వాల శాలువా, బోకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తానెప్పుడూ జర్నలిస్టులకు సన్నిహితంగా ఉంటానన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, 46వ డివిజన్ కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, వై.వెంకటేశ్వరరావు బూసి శ్రీను, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందికి

# గుడ్ న్యూస్

## ఫస్ట్ తారీఖున జీతాల జమ

ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాల చెల్లింపు విషయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, సొసైటీలు, విశ్వవిద్యాలయాలు, ఇతర ప్రభుత్వ అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందికి ఈ నెల మొదటి తేదీనే జీతాలు విడుదలయ్యాయి.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ బుధవారం ఉద్యోగుల జీతాలను విడుదల చేసింది.

జీతాల చెల్లింపులో ఆలస్యం వల్ల ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన సీఎం రేవంత్‌రెడ్డి ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, హానరేరియం ప్రాతిపదికన పనిచేస్తున్న సిబ్బందికి కూడా ప్రతి నెలా జీతాలు ఆలస్యం లేకుండా అందించాలని ఇటీవలే అధికారులను ఆదేశించారు.

సీఎం ఆదేశాల అమలులో భాగంగా ఆర్థిక శాఖ ఇటీవల అన్ని శాఖలు, విభాగాలకు సర్క్యులర్ జారీ చేసింది.

జీతాల బిల్లుల సమర్పణ, పరిశీలన, ఆడిట్, ఆథరైజేషన్‌లో జాప్యం రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది.

ప్రతి నెల 25వ తేదీలోగా జీతాలు, రెమ్యునరేషన్ బిల్లులను ట్రెజరీ, పే అండ్ అకౌంట్స్, అకౌంట్స్ విభాగాలకు సమర్పించాలని ఆదేశించింది. నెల చివరి పని దినానికల్లా పరిశీలన, ఆడిట్, ఆథరైజేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని స్పష్టం చేసింది.

ఈ అదేశాల అమలు.. జీతాల చెల్లింపుల వివరాలపై ముఖ్యమంత్రి బుధవారం ఆర్థిక శాఖ అధికారులను ఆరా తీశారు.

ఈ నెల బిల్లులు అందిన అన్ని విభాగాల ఉద్యోగులకు బుధవారం జీతాలు జమ చేసినట్లు ఆర్థిక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు.

# "సర్" కార్యక్రమంపై అధికారులు అవగాహన కల్పించాలి

**- బిఆర్‌ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్**

వనపర్తి జిల్లా బ్యూరో జులై 01(విజన్ ఆంధ్ర ): సర్ సందేహాలు కలుగుతున్నాయని, అవగాహన లోపంతో ప్రజల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని వనపర్తి బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అన్నారు. బిఆర్ ఎస్ మండల నాయకులు, జిల్లా నాయకులు కలిసి వనపర్తి మండలం పెద్దగూడెం తాండా,సవాయిగూడెం,ధాత్రాయిపల్లి తాండా,చందాపూర్ గ్రామ నాయకులతో కలసి పర్యటించారు.

ఓటర్ జాబితా సవరణలో బి.ఆర్.ఎస్, బూత్ ఏజెంట్లు విధిగా పాల్గొనాలని సూచించారు.నాయకులను కార్యకర్తలను అప్రమత్తం చేస్తున్న బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు.

సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ జాబితా సవరణ చేపట్టాలని బి.ఆర్.ఎస్ పార్టీ బూత్ ఏజెంట్లకు, నాయకులకు, కార్యకర్తలకు బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ పిలుపునిచ్చారు. నమోదు,మార్పులు, చేర్పులు కార్యక్రమం చేపట్టాలని, పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కె.మాణిక్యం, సింగల్



విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి,ధర్మా నాయక్,మండల రైతు సమితి అధ్యక్షులు దేవర్ల.నరసింహ,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ డేగ.మహేశ్వర్ రెడ్డి, నారాయణ నాయక్,టిక్యా నాయక్, శంకర్ నాయక్, చిట్యాల.రాము,ఆయా గ్రామాల బిఎల్‌ఓ,, బిఎల్ ఏ లు బిఆర్‌ఎస్ గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జడ్చర్లలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేత

**- ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా**

**- అంబేడ్కర్ కళాభవన్‌లో చెక్కుల పంపిణీ**

**- లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే అనిరుధ్**

**- పారదర్శకంగా సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే**

**- ప్రతి ఇంటికి ప్రభుత్వ మేలు చేరాలి**

జడ్చర్ల, జులై 01,(విజన్ ఆంధ్ర): పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సాయం అందించే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం జడ్చర్లలో జరిగింది. స్థానిక అంబేడ్కర్ కళాభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు. ఆడబిడ్డల పెళ్లి ఖర్చులు తల్లిదండ్రులపై భారం పడకుండా ఆర్థిక భరోసా ఇవ్వడమే ఈ పథకాల ఉద్దేశమని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందని, అర్హులైన ఒక్కరూ మిగిలిపోకుండా చూస్తోందని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఇప్పటికే వందలాది కుటుంబాలు ఈ పథకాల ద్వారా లబ్ధి పొందాయని ఎమ్మెల్యే వెల్లడించారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని సద్వినియోగం



చేసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి గడపకు ప్రభుత్వ మేలు చేరేలా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంతో తమకు పెద్ద భారం తగ్గిందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, లబ్ధిదారుల కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్ పై సందేహాలు - ఇంటిటా పత్రాలు పంపిణీ చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

వనపర్తి బ్యూరో జూన్ 29 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సబ్ ప్రక్రియలో భాగంగా సమగ్ర సమాచార సేకరణ కోసం ప్రజలకు అందించిన పత్రాలను ఎలా వివరాలు నమోదు చేయాలని తెలియక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వివరాల సేకరణ కోసం అనేక విధాలుగా కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయవలసి ఉంటుందని, 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారు వివరాలు నమోదు చేయడానికి తల్లిదండ్రుల ఓటర్ వివరాలను నమోదు చేయవలసి ఉంటుంది,. తల్లిదండ్రుల సమాచారం సేకరించాలంటే ఆ ప్రాంతంలోని పోలింగ్ బూత్ వివరాలు తల్లిదండ్రుల ఓటర్ క్రమ సంఖ్య వివరాలు నమోదు చేయవలసి ఉ ంటుందని అందుకోసం బిఎల్‌ఓ పనిచేస్తున్న వారి సమక్షంలోనే ప్రతి ఒక్కరి సమగ్ర సమాచారం వివరాలను నమోదు చేస్తే బాగుంటుందని ప్రజలు వివరిస్తున్నారు. ప్రతి ఇంటికి సబ్ ప్రక్రియలో భాగంగా బిఎల్వోలు పత్రాలను అందించి వెళ్తున్నారు తప్ప వారికి పూర్తిగా అర్థమయ్యే రీతిలో వివరించలేకపోతున్నారనీ ప్రజలు పేర్కొంటున్నారు. ప్రతి పట్టణం వార్డు గ్రామాల్లో ప్రజల సమగ్ర సమాచారం తెలిసిన బీఎల్‌ఓ లు పత్రాన్ని వివరించే విధానం గురించి ప్రతి ఒక్కరికి వివరించాలని ప్రజలు కోరుతున్నారు. సర్ ప్రక్రియపై పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో అహోగాన కల్పించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. జిల్లాలో సర్ ప్రక్రియపై ఉన్నత స్థాయి అధికారులు మాత్రమే ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో వార్డుల్లో సార్ ప్రక్రియపై అవగాహన

**సర్ కార్యక్రమం విజయవంతం కోసం అధికారులు విశ్వప్రయత్నలు గ్రామాల్లో ఉన్నా బిఎల్ ఓ,,బిఎల్ ఏ సమక్షంలో సమగ్ర సమాచారం సేకరణ చేయాలంటున్నా ప్రజలు**

**- గ్రామాల్లో అవగాహన సదస్సు లు ఏర్పాటు చేయాలి**

**- వనపర్తి జిల్లాలో ప్రారంభమైన సర్ ప్రక్రియ పత్రాల పంపిణీ**

కలిగించకపోవడం వల్ల బిఎల్‌ఓ అందించిన పత్రాలను ఎలా నమోదు చేయాలి ఏ ఏ పత్రాలు వారి అందించాలనే సందేహాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. సర్ పక్రియాలో భాగంగా ప్రతి వాడు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, గ్రామ అధికారుల సమక్షంలో ఒక పత్రాన్ని ఏ విధంగా తయారు చేస్తారని విధానాన్ని ప్రజలకు వివరించాలని ప్రజలు కోరుతున్నారు. సోషల్ మీడియా పలు రకాల సందేహాలతోనా సర్వప్రక్రియపై అవగాహన కల్పించిన ప్రజల్లో సందేహాలు నెలకొంటున్నాయి. జిల్లా ఉన్న స్థాయి అధికారులు స్పందించి సర్ ప్రక్రియపై పట్టణ వార్డు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు అవగాహన సభలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎక్కడ ఏ ఒక్క అంశం తప్పుగా నమోదు చేసిన ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్కరి వివరాలను బిఎల్‌ఓ సమక్షంలోని బిఎల్‌ఎ ల ద్వారా సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ప్రజలు కోరుతున్నారు.

సర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చేసిన కఠినమైన చర్యలు ఉ



ంటాయని జిల్లా ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలించి గ్రామ ప్రజలకు పత్రాన్ని ఎలా నమోదు చేయాల అంశం పైన వివరించాలని ఉన్నత అధికారులు బిఎల్‌ఓ లకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు సమగ్ర సమాచార సేకరణలో భాగస్వామ్యం అవుతామని వారి పేర్లను జిల్లా ఉన్నతాధికారులకు అందించారు. ఎక్కడ ఏ ఒక్క నాయకుడు కనపడడం లేదు. ప్రభుత్వ నియమించిన బిఎల్వోలు మాత్రమే ప్రతి ఇంటికి తిరిగి పత్రాలు పంపిణీ చేస్తున్నారు వారికి అవగాహన కల్పిస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలకు అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు అర్థమయ్యే రీతిలో పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్లే బిఎల్‌ఓ లు ప్రతి కుటుంబానికి సార్ ప్రక్రియపై వివరాలు వివరించాలని ప్రజలు కోరుతున్నారు. పత్రాలను ఏ విధంగా నమోదు చేయాలో తెలియక పోయిన ప్రజలకు వారి సమక్షంలో పత్రాలను నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# అన్నా–అక్క మెంటర్‌షిప్ అవగాహన కార్యక్రమం

**పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాఠశాలల్లో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులకు శ్రీకారం**

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాములు**

బిజినపల్లి రిపోర్టర్ (విజన్ ఆంధ్ర) జూలై 01 బుధవారం : నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఆధ్వర్యంలో అన్నా––అక్క మెంటర్‌షిప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కళాశాలలో ఐదవ సెమిస్టర్‌లో చదువుతున్న విద్యార్థులు ఇటీవల ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకొని, ఇప్పుడు ఆ జ్ఞానాన్ని పాఠశాల విద్యార్థులకు అందించే దిశగా ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజినపల్లి మండల పరిసర ప్రాంతాల్లోని పాఠశాలలను సందర్శించిన డిగ్రీ కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ లెర్నింగ్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ సాధనాల వినియోగం, ఆన్‌లైన్ విద్యా వనరులు, సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం వంటి అంశాలపై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, సాంకేతిక నైపుణ్యాలు, డిజిటల్ పరిజ్ఞానం పెంపొందించడంతో పాటు భవిష్యత్ విద్యా, ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అందించడమే ప్రధాన లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నా––అక్క మెంటర్‌షిప్ కార్యక్రమం ద్వారా డిగ్రీ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ, తమకు లభించిన పరిజ్ఞానాన్ని సమాజానికి పంచుకోవడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాములు తెలిపారు. నేటి సాంకేతిక యుగంలో ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌పై విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, ఈ కార్యక్రమం ఆ దిశగా ఒక కీలక ముందడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల నోడల్ అధికారులు శివ దొడ్ల, బి. వెంకటేష్, ఏ. మనోజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుష్మ, లైబ్రేరియన్ శ్రీనివాసులు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగరాజు, అధ్యాపక బృందం మరియు కళాశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు కూడా ఏఐ, డిజిటల్ లెర్నింగ్ అంశాలపై ఆసక్తిగా పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకుంటూ శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని రానున్న రోజుల్లో మరిన్ని పాఠశాలలకు విస్తరించి, ఎక్కువ మంది విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానాన్ని చేరవేయాలని కళాశాల యాజమాన్యం నిర్ణయించింది.

## రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ డాక్టర్స్ డే



**- డాక్టర్ లను సన్మానం చేసి రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు పిర్యా నాయక్**

**- ప్రధాన కార్యదర్శి శాంరాయినోళ్ళ సంతోష్ రావు**

**- కోశాధికారి జంగం శివరాజయ్య స్వామి**

రేగోడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వికాస్, డాక్టర్ శ్వేత లను జాతీయ డాక్టర్స్ డే సందర్బంగా రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు పిర్యా నాయక్, ప్రధాన కార్యదర్శి సంతోష్ రావు లయన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి జాతీయ డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పిర్యా నాయక్ మాట్లాడుతు పెద ప్రజలకు సేవలు అందిస్తున్న డాక్టర్ లను, వారి సేవలను కొనియాడుతూ వారికీ శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో లయన్స్ మున్నూరు కిషన్, చోటు మియా,ఫాజిల్,బస్వరాజ్,షఫీ,జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత పైన అవగాహన




మెదక్ /రేగోడ్ జూలై 01(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు జాతీయ డాక్టర్ డే సందర్బంగా రేగోడ్ మండలం టి.లింగంపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆరోగ్యం, పరిసరాల పరి శుభ్రత పైన డాక్టర్ అక్బర్ అలీ చే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా డాక్టర్ అక్బర్ అలీ మాట్లాడుతు వర్షాకాలంలో పాఠశాల విద్యార్థులు స్వీయ పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత గురించి విద్యార్థులకు సూచనలు చేశారు. అనంతరం జాతీయ డాక్టర్స్ డే సందర్బంగా అక్బర్ అలీ ని రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాథనోపాధ్యాయులు ప్రభు,ఉప సర్పంచ్ అమృత్ రావు,రేగోడ్ మంజీరా లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శాంరాయినోళ్ళ సంతోష్ రావు, లయన్స్ సభ్యులు పట్లోళ్ళ శివాజీ రావు,సిందుల జైపాల్ రెడ్డి,కడాజీ నీతిష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం



మక్తల్, జూలై 1 విజన్ ఆంధ్ర : మక్తల్ పట్టణంలో గల స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లను ఘనంగా సన్మానించడం జరిగింది. వాసవి క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ.. వైద్యులు మన ప్రాణాలను కాపాడే దేవుళ్ళు. వారు సమాజానికి చేస్తున్న నిస్వార్థ సేవలను, త్యాగాలను గుర్తించి గౌరవించడానికి 'డాక్టర్స్ డే' (జాతీయ వైద్యుల దినోత్సవం) ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని,రోగుల పట్ల వైద్యులు చూపే కారుణ్యాన్ని, వారు పడే శ్రమను గుర్తించి వైద్యులకు సన్మానం చేయడం జరిగిందని, ప్రతి సంవత్సరం జూలై 1న డాక్టర్స్ డే ని చేసుకుంటామని, డాక్టర్లను గౌరవించడం మన బాధ్యత అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సుపరిండెంట్, డ్యూటీ డాక్టర్లు, వైద్యులు డాక్టర్ రాము, డాక్టర్ ప్రహ్లాద్, డాక్టర్ అశ్విని, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు బిలకంటి నరసయ్య, మనసాని రంజిత్, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, సెక్రటరీ కొత్త ఆంజనేయులు, కోశాధికారి తాళంపల్లి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎల్. ఒ లు ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను సమగ్రంగా పూరించి బి.ఎల్ ఒ లకు తిరిగి ఇవ్వాలి

**వనపర్తి ఆర్డిఓ సుబ్రమణ్యం**



వనపర్తి జిల్లా బ్యూరో జులై 01 (విజన్ ఆంధ్ర ):ఎన్యూమరేషన్ ఫారం నింపి తిరిగి ఇవ్వని వారి పేర్లు కొత్తగా వచ్చే ఓటర్ జాబితాలో పేర్లు ఉండవని స్పష్టం చేసిన ఆర్డిఓ డి సుబ్రమణ్యం

స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ ప్రక్రియలో భాగంగా బిఎల్వోలు ఇప్పటికే ఇంటింటికి తిరిగి ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారం లను 2002 ఓటరు జాబితా లోని వివరాల ఆధారంగా పూరించి ప్రస్తుత ఫోటో అతికించి తిరిగి బి ఎల్ ఓ లకు ఇవ్వాలని వనపర్తి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం మీడియా ద్వారా ప్రజలను కోరారు.

బుధవారం ఆర్డీవో కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వివరిస్తూ ఇప్పటివరకు ఓటరుగా ఉండి గత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు సైతం బిఎల్ఓ లు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారం ను నింపి ఇవ్వాల్సి ఉంటుందని లేనిపక్షంలో కొత్తగా ఏర్పాటు ఓటరు జాబితాలో పేరు నమోదు చేయబడదని తెలియజేశారు. బి ఎల్ వో ల ద్వారా ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారం ను జాగ్రత్తగా పరిశీలించి 2002 లో ఓటర్లు అయి ఉంటే వారంలో 1,3వ భాగాలను పూరించి లేటెస్ట్ ఫోటో అతికించి ఫారం పై సంతకం చేసి ఒక కాపీ బీఎల్ఓ లోకి ఇచ్చి మరో కాపీని బిఎల్ఓ వద్ద రిసిప్ట్ గా రాయించుకుని వద్ద ఉంచుకోవాలని తెలియజేశారు. ఏనుమరేషన్ ఫారం ను నింపడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే బిఎల్ఓ లను అడిగి వారి సూచనల మేరకు ఫారం నింపుకోవాలని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో 275570 ఓటర్లు ఉండగా ఈరోజు వరకు 236, 060 ఏనుమరేషన్ ఫారాలను బి ఎల్ వో ల ద్వారా ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరిగిందని మిగిలిన ఫారాలను సైతం గురువారంలోగా 100% పంపిణీ పూర్తి చేస్తామని తెలియజేశారు. ఫారము నింపడంలో బిఎల్ఓ లకు పూర్తి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఎనుమరేషన్ ఫారాలు తిరిగి ఇచ్చిన వాటిని పరిశీలించి జులై 31 నాటికి ముసాయిదా ఓటరు జాబితా సిద్ధం చేసి అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉంచడం జరుగుతుందన్నారు. ఓటర్లందరూ విధిగా ఓటర్ జాబితాలో తమ పేరు ఉందో లేదో తెలుసుకొని ఒకవేళ పేరు లేకుంటే ఆర్డీఓ కు అప్పీల్ చేసుకొని జాబితాలో పేరు నమోదు అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. అక్టోబర్ ఒకటో తేదీ 2026 నాడు తుది ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తీ అవుతున్న యువతీ యువకులు సైతం ఫారం 6 ను పూరించి బిఎల్ఓ లకు జూన్ 24 లోపు అందించాలని సూచించారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు ఏమైనా మార్పు చేర్పులు చేయాలనుకుంటే ఫారం 8 నింపి మార్పు చేర్పులు చేసుకోవచ్చని తెలియజేశారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా
## - అయిజ పిఏచ్ సి.లో డాక్టర్స్ ను సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి

అయిజ జూలై 01 (విజన్ ఆంధ్ర) : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని పీహెచ్సీ నందు డాక్టర్ లను,ఏఎన్ఎం. లకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యో నారాయనో హరి అని వైద్యుడు దేవుని తో సమానమని, ముఖ్యంగా కరోనా విపత్తు సమయంలో ప్రాణాలు, కుటుంబం లెక్క చేయకుండా ప్రజలకు వైద్యం చేస్తూ చాలా మంది వైద్యులు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా వారు 24 గంటలు అందుబాటులో ఉంటారని ముఖ్యంగా కరోనా సమయంలో ఏఎన్ఎం.లు ఆశా వర్కర్లు ఇంటి ఇంటికి తిరిగి మందులు ఇచ్చే సమయం లో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని, కాబట్టి ప్రతి ఒక్కరూ డాక్టర్స్ ,ఏఎన్ఎం. లు, ఆశా వర్కర్ల కు సంతాపం తెలియజేయాలి, జూలై 1 వ తేదీ న డాక్టర్స్ డే సందర్భంగా వీలైన చోట మీకు సమీపంలో ఉన్న డాక్టర్స్, సిబ్బంది ని సన్మానం చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ అయిజ పట్టణ, మండల అధ్యక్షులు తెలుగు నర్సింహ,గోపాలకృష్ణ, నాయకులు లక్ష్మణ్ గౌడ్, భీమన్న, ఖుషీ,నేత్రా,దేశు తదితరులు పాల్గొన్నారు.

# 'విజన్ ఆంధ్ర' వార్తకు తిరుగులేని విజయం!

పెన్‌పహాడ్, జూలై 01( విజన్ ఆంధ్ర ):నిజాయితీతో కూడిన జర్నలిజానికి ఎల్లప్పుడూ విజయమే లభిస్తుందని, ప్రజా పక్షాన నిలిచే వార్తా కథనాలకు అపజయాలుండవని 'విజన్ ఆంధ్ర' తెలుగు దినపత్రిక మరోమారు చాటిచెప్పింది. ఎంతో మంది అసాధ్యం అనుకున్న ఒక క్లిష్టమైన ప్రజా సమస్యను సైతం తన కలం బలంతో సుసాధ్యం చేసి చూపించింది. మండల కేంద్రంలో నిబంధనలకు లోబడి, జనావాసాల మధ్య నిర్మిస్తున్న సెల్ టవర్ నూతన నిర్మాణంపై 'విజన్ ఆంధ్ర' ప్రచురించిన వరుస కథనాలకు అధికార యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. పూర్తి చట్టపరమైన నిబంధనలకు లోబడి, క్షేత్రస్థాయి వాస్తవాలను, ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తూ పత్రిక అందించిన వార్తలు అధికారుల మనసులను గెలుచుకున్నాయి.'విజన్ ఆంధ్ర' పత్రికలో వచ్చిన కథనాలపై గ్రామ పంచాయతీ యంత్రాంగం తక్షణమే స్పందించింది. గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి గ్రామసభను ఏర్పాటు చేసి, జనావాసాల మధ్య టవర్ ఏర్పాటుపై స్థానికుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు సర్పంచ్ ఒగ్గు రవి సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, గ్రామసభలోని మెజార్టీ సభ్యులు, గ్రామ పెద్దలు చట్టప్రకారం ఈ నిర్మాణాన్ని నిలిపివేయాలని నిర్ణయించారు.

పూర్తిగా నిలిచిన పనులు – 'విజన్ ఆంధ్ర' కలం బలానికి విజయం:

గ్రామసభలో వ్యక్తమైన ప్రజాభిప్రాయం, మెజార్టీ సభ్యుల నిర్ణయం మేరకు సదరు సెల్ టవర్ నూతన నిర్మాణ పనులను పూర్తిగా ఆపివేస్తున్నట్లు సమాచారం. నిబంధనల ప్రకారం ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామసభ ద్వారా సమస్య పరిష్కారమయ్యేలా చేయడంలో, అసాధ్యమైన పనిని సుసాధ్యం చేయడంలో 'విజన్ ఆంధ్ర' దినపత్రిక చూపిన చొరవ అమోఘం. ఈ పరిణామంతో మండల వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా సమస్యలపై స్పందించి, పారదర్శకంగా వార్తలు రాయడంలో 'విజన్ ఆంధ్ర' కు విజయమే గాని అపజయాలు లేవని ఈ సంఘటనతో మరోసారి స్పష్టమైందని స్థానిక ప్రజలు కొనియాడుతున్నారు.

## మా కాలనీలో డ్రైనేజ్ నిర్మాణం చేయండి అని ఐజ మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం అందజేసిన ఎస్సీ కాలనీ15 వ వార్డు ప్రజలు

అయిజ : జులై 1 విజన్ ఆంధ్ర : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీ 15వ వార్డులో మంగళవారం రాత్రి సుమారు 10:00 సమయంలో 15వ వార్డు ఎస్సీ కాలనీలో బొగ్గుల ఫిలిప్ ఇంటి వెనకాల కాళీ ప్రదేశంలో దాదాపు సగం ఊరు నుండి వస్తున్న మురికి నీరు ఈ ఖాళీ స్థలంలో చేరి అక్కడ విపరీతంగా జమ్ము మొలవడం జరిగింది.

ఈ జమ్ము లో దాదాపు నాలుగు లైన్లు కరెంటు స్తంభాలు వెళ్లడం జరిగింది .

అందులో ఒకటి ప్రమాదవశాత్తుగా తెగిపడి నిప్పు చెలరేగి నిప్పు అంటుకోవడం జరిగింది.

సమయానికి చూసినవారు ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇచ్చి మంటలను అదుపు చేసి పెద్ద ప్రమాదాన్ని జరగకుండా ఆపేశారు. కానీ ఇలాంటి ప్రమాదం మరలా జరగకుండా మున్సిపల్ అధికారులు అక్కడ చేరిన మురికి నీరుని సరైన పద్ధతిలో కాలువలు చేసి నీటిని వెళ్లగొట్టగలరు. లేనియెడల ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అక్కడ ఎంతో మంది రైతులు వారి యొక్క పశువులకు కావాల్సిన పశుగ్రాసాన్ని అనగా మేత ను వారి చొప్పదడ్డలో వాముగా వేసుకోవడం జరిగింది. ప్రమాదం జరిగి ఒక్క వాము కాలిన చొ రైతులకు చాలా నష్టం కలిగే ప్రమాదం ఉంది . అలాగే చుట్టుపక్కలనే ఇల్లు ఉన్నాయి. కాబట్టి మున్సిపాలిటీ అధికారులు త్వరలో స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపగలరని 15 వ వార్డు ప్రజలు ఈరోజు ఐజ మున్సిపాలిటీ కమిషనర్ గారికి వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది. అధికారులు త్వరగా చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించకపోతే కాలనీ ప్రజలు ధర్నాకు కూర్చోవడానికి కూడా వెనకాడడం లేదు కాబట్టి అధికారులు త్వరగా స్పందించి సమస్యను పరిష్కరించగలరు అని వార్డు ప్రజలు కోరుతున్నారు.

# విద్యతో నే పేదరికం నిర్మూలన

## బి విద్యార్థులకు సైకిలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



కొత్తకోట జులై 1 (విజన్ ఆంధ్ర): కొత్తకోట: రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ బడులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ బడులను బలోపేతం చేస్తున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మీరాశి పల్లి పామాపురం పాలెం గ్రామాలలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నంత శిఖరాలను చేరుకోవాలని ఆయన సూచించారు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి ప్రభుత్వ బడుల లో నాణ్యమైన భోజనంతోపాటు పుస్తకాల పంపిణీ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్య బోధనను అందించడం జరుగుతుందన్నారు విద్యలో రాణించి గ్రామానికి మండలానికి జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మిరాశీ పల్లి గ్రామంలో ఎస్ఆర్ఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర చంద్రశేఖర్ విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పి.ప్రశాంత్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బీచుపల్లి యాదవ్, ఎంఈఓ కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు మిద్దె సత్యనారాయణ, ఉపాధ్యాయులు భీంపల్లి బాలరాజు, సర్పంచులు నీరజ, మేకల అనురాధ, వైదేహి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుంభకోణాలతో సింగరేణి నష్టాల్లోకి

- లేని బొగ్గుకు ట్యాక్స్ చెల్లించారు
- లక్షల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు చెల్లించారు
- బాకీలు చెల్లించక సంస్థపై ఆర్థిక భారం
- అవినీతితో సింగరేణిలో తగ్గిన ఉత్పత్తి
- అభివృద్ధి నిధుల పేరిట మోసం

మందమర్రి, జులై 1 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో చేస్తున్న కుంభకోణాలతో సింగరేణి సంస్థను నష్టాల్లోకి నెడుతున్నారని, రాబోయే రోజుల్లో సింగరేణి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. సాధించని బొగ్గు ఉత్పత్తికి ఉత్తగానే టాక్స్ లను చెల్లిస్తూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దె రాగడి ఎం.ఎన్.ఆర్ గార్డెన్స్ వేదికగా నిర్వహించిన 'సింగరేణి పరిరక్షణ సదస్సు' వేదికగా పవర్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి కుంభకోణాలను మందమర్రి,శ్రీరాంపూర్,బెల్లంపల్లి కార్మికులకు వివరించారు. సింగరేణి సంస్థను అదానీ,అంబానీలకు అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి కాపాడేందుకు పోరాటాలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. లక్షల కోట్ల రూపాయల టెండర్లను సైట్ విజిట్ సర్టిఫికెట్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డికి అప్పగించినట్లు తెలిపారు. ఓ జిఎం స్థాయిలో ఇచ్చే ఉద్యోగ నియామక పత్రాలను ఉప ముఖ్యమంత్రి,మంత్రులు ఇస్తున్నారని విమర్శించారు. ఇక ఐదో స్థానంలో ఉన్న జైపూర్ పవర్ ప్లాంట్ 65 వ స్థానానికి పడిపోయిందన్నారు. ఒకప్పుడు ఫిక్స్ డిపాజిట్ లాభాల్లో ఉన్న సింగరేణి ఒడికి పరిమితం అయిందన్నారు.

సింగరేణితో బీఆర్ఎస్ పేగు బంధం

జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో..రేవంత్ రెడ్డి వీరంగం కనిపిస్తుంది తప్ప..రాష్ట్ర ప్రజలు ఎక్కడ సంతోషంగా లేరన్నారు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అన్నారు. క్యాతన్ పల్లి వేదికగా నిర్వహించిన సింగరేణి పరిరక్షణ సదస్సులో సింగరేణి కార్మికులను ఉద్దేశించి బాల్క సుమన్ మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి సింగరేణికి పేగు బంధం ఉందని,సింగరేణి పరిరక్షణ కొరకు అహర్నిశలు కృషి చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి ఏరియాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ బొందల గడ్డగ మారుస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి పోరాటాలు కొత్త కాదని,సింగరేణి వ్యాప్తంగా స్కాం లను బయట పెట్టేందుకు మరో పోరాటానికి శ్రీకారం చుట్టామన్నారు. అలాగే కేసులు,అరెస్ట్ లు తనకు కొత్త కాదని,సింగరేణి కార్మికుల కోసం ఎంత దూరం వెళ్ళేందుకైనా తాను సిద్ధం ఉన్నన్నారు బాల్క సుమన్. అధికారంలో ఉన్నప్పుడు సింగరేణిలో అనేక పోరాటాలు చేశామని గుర్తు చేశారు.సింగరేణి కి పూర్వ వైభవం తీసుకురావడమే బీఆర్ఎస్ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.